
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5



విశాఖపట్నం
జిల్లా వార్తలు
శనివారం 6 డిసెంబరు 2025



వన్డే వార్

నేడే భారత్-దక్షిణాఫ్రికా మ్యాచ్

కీలక సమరానికి సిద్ధమైన ఏసీఏ-వీడీసీఏ స్టేడియం

- అందరిదృష్టి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలపైనే...
- మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం కానున్న మ్యాచ్



విశాఖపట్నం స్పోర్ట్స్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి):

పోతినమల్లయ్యపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య శనివారం జరగనున్న అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌కు సర్వం సిద్ధమైంది. మూడు వన్డేల సిరీస్‌లో ఇరుజట్లు 1-1తో సమంగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ జరిగిన చివరి మ్యాచ్ కీలకంగా మారింది. గెలుపు కోసం ఇరుజట్ల సారథులు వ్యూహ ప్రతి వ్యూహాలతో సన్నద్ధమవుతున్నారు.

అందరి దృష్టి విరాట్, రోహిత్ శర్మలపైనే..

క్రీడాభిమానుల దృష్టి అంతా విరాట్ కోహ్లీ, రోహిత్‌శర్మలపైనే ఉంది. వరుసగా రెండు మ్యాచ్‌లలో సెంచరీలతో చెలరేగిన కోహ్లీ... ఈ మ్యాచ్‌లో కూడా సెంచరీ సాధించాలని ఆకాంక్షిస్తున్నారు. ఇప్పటివరకూ ఇక్కడ జరిగిన వన్డేల్లో కోహ్లీ మూడు సెంచరీలు చేశాడు. ఇక ఇక్కడి పిచ్‌పై అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డు రోహిత్‌శర్మ పేరిట ఉంది. దీంతో అతను కూడా రాణించే అవకాశాలు ఉన్నాయని ప్రేక్షకులు ఆశిస్తున్నారు. అంతేకాకుండా విరాట్, రోహిత్‌లకు విశాఖలో ఇదే చివరి మ్యాచ్‌గా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.

నో సీటు నంబర్ విధానం

ఈ మ్యాచ్‌కు సీటు నంబరింగ్ విధానం అమలు చేయకపోవడం చర్చనీయాంశమైంది. ఫస్ట్ కమ్ ఫస్ట్ మాదిరిగా ముందు వచ్చినవారు తమకు ఇష్టమైన సీట్లలో కూర్చునే విధానాన్ని అమలు చేయనున్న నేపథ్యంలో ప్రేక్షకులలో ఆందోళన నెలకొంది. మ్యాచ్‌కు కనీసం రెండు గంటల ముందుగా స్టేడియంలోకి వెళ్లకపోతే ముందు సీట్లు లభించవని భావిస్తున్నారు. ఈ విధానంతో ... మిగతా 6వ పేజీలో

లోకల్ బాయ్ నితీష్‌కు చాన్స్ దక్కేనా?



నితీష్‌కుమార్‌రెడ్డి నెట్ ప్రాక్టీస్

ఈ మ్యాచ్‌లో లోకల్ బాయ్ నితీష్‌కుమార్ రెడ్డికి తుది జట్టులో స్థానం దక్కుతుందో లేదో అనే ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. రాంచీ, రాయ్‌పూర్‌లో జరిగిన రెండు వన్డేలలో నితీష్ కుమార్‌రెడ్డి బెంచ్‌కే పరిమితమయ్యాడు. రాంచీలో జరిగిన తొలి వన్డేలో మిడిల్ ఆర్డర్‌లో రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్ విఫలం కావడంతో రెండో వన్డేలో నితీష్ తుది జట్టులో చేరతాడని క్రీడాభిమానులు ఆశించారు. అయితే రెండో వన్డేలో కూడా నితీష్‌కుమార్‌రెడ్డిని బెంచ్‌కే పరిమితం చేశారు. రెండో వన్డేలో రుతురాజ్ గైక్వాడ్ సెంచరీతో చెలరేగి తన స్థానాన్ని పదిలం చేసుకోగా, ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ రనౌటై నిరాశపరిచాడు. దీంతో మూడో వన్డేకు వాషింగ్టన్ సుందర్ స్థానంలో మరొక ఆల్‌రౌండర్‌ను తీసుకోవాల్సి వస్తే నితీష్‌కుమార్‌రెడ్డికి చోటు దక్కే అవకాశాలున్నాయని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నారు.

ప్రజాధనం దుర్వినియోగం

ఇంకెన్నాళ్లీ మహా దోపిడీ!?

- అక్రమాలకు నిలయం ప్రజారోగ్య విభాగం
- నగరంలో ఏ కార్యక్రమం జరిగినా భారీగా పనులు చేపట్టాలంటూ ప్రతిపాదనలు
- అత్యవసరం పేరిట నామినేషన్‌పై అస్మదీయులకు కాంట్రాక్టులు
- రెట్టింపు మొత్తానికి బిల్లులు
- అధికారులకు వాటాలు
- పారిశుధ్య కార్మికులు ఉన్నా... రోజువారీ వేతనంపై వందలాది మందిని తీసుకున్నట్టు తప్పుడు లెక్కలు
- తాత్కాలిక టాయిలెట్ల వద్ద డ్రమ్ముల ఏర్పాటు పేరిట రూ.కోట్లు చెల్లింపు
- ముందువెనుకా ఆలోచించకుండా స్టాండింగ్ కమిటీ ఆమోదించడంపై విమర్శల వెల్లువ



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో ప్రజారోగ్య విభాగం పనితీరు తరచూ వివాదాస్పమవుతోంది. నగరంలో ఏదైనా కార్యక్రమం తలపెట్టడమే తరువాయి భారీగా పనులు చేయాల్సి ఉందంటూ ప్రతిపాదనలు తయారుచేస్తోంది. ఆయా పనులకు టెండర్లు పిలవకుండా అత్యవసరం పేరుతో అస్మదీయులకు నామినేషన్‌పై అప్పగిస్తోంది. కాంట్రాక్టర్లు చేసిన ఖర్చు కంటే రెండు, మూడింతలు బిల్లు పెట్టి జీవీఎంసీ ఖజానాను కొల్లగొడుతున్నారు.

నగరంలో పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన పనులన్నీ ప్రజారోగ్య విభాగం పర్యవేక్షిస్తుంది. పారిశుధ్యం కోసం శాశ్వత, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఆరు వేల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా తమకు కేటాయించిన ప్రాంతాల్లో రోడ్లను శుభ్రం చేయడం, డ్రైనేజీల్లో పూడికతీయడం చేస్తుంటారు. అయితే నగరంలో ఏదైనా కార్యక్రమం జరిగినప్పుడు, ప్రముఖులు వచ్చినప్పుడు రోడ్లు శుభ్రం చేయడం కోసం రోజువారీ వేతనం ప్రాతిపదికన తాత్కాలిక కార్మికులను నియమించామంటూ భారీగా బిల్లులు పెడుతున్నారు. ఈ ఏడాది జనవరిలో ఐఎఫ్ఆర్, జూన్‌లో యోగాంధ్ర, జూలైలో సింహగిరి ప్రదక్షిణ కార్యక్రమాలతోపాటు గత నెలలో జరిగిన పారిశ్రామిక పెట్టుబడిదారుల సదస్సు సందర్భంగా భారీగా తాత్కాలిక పారిశుధ్య సిబ్బందిని నియమించినట్టు అధికారులు రికార్డుల్లో చూపించారు. వారిని సరఫరా చేసిన కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించాలంటూ గత ఐదు స్టాండింగ్ కమిటీ సమావేశాల్లోనూ రూ.కోట్లు చెల్లింపునకు ఆమోదం తెలిపారు.

అయితే తాత్కాలిక పారిశుధ్య కార్మికుల నియామకంపై ఎప్పటినుంచో ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా నియమించిన సిబ్బందికి ఐదారు రెట్లు ఎక్కువ మందిని తీసుకున్నట్టు చూపించి అడ్డగోలుగా బిల్లులు డ్రా చేస్తున్నారని కొంతమంది అధికారులే చెబుతున్నారు.


అయినాసరే తాత్కాలిక కార్మికుల నియామకానికి సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లు చెల్లింపు అంశాన్ని స్టాండింగ్ కమిటీ అజెండాలో అధికారులు పొందుపరుస్తూనే ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తాజాగా యోగాంధ్రకు తాత్కాలిక కార్మికులను వివిధచోట్ల నియమించినట్టు చూపించి బిల్లు చెల్లింపు కోసం ప్రతిపాదనలను అజెండాలో చేర్చారు. ఈ వ్యవహారంలో అధికారులకు సైతం వాటాలు అందుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా ఐదో వార్డు నుంచి ఏడో వార్డు వరకూ రోడ్లను శుభ్రం చేసేందుకు ఇప్పుడున్న సిబ్బంది సరిపోనందున అదనపు సిబ్బందిని నియమించామని వారికి వేతనాలు చెల్లించేందుకు అనుమతించాలని కోరుతూ స్టాండింగ్ కమిటీ అజెండాలో ప్రతిపాదించారు. అలాగే ఈ ఏడాది జూలైలో జరిగిన సింహగిరి ప్రదక్షిణ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన తాత్కాలిక మరుగుదొడ్ల వద్ద నీటిని అందుబాటులో ... మిగతా 6వ పేజీలో

గుడి... వెనుకబడి

ఈ ఏడాది జూన్ నుంచి భక్తుల అభిప్రాయాలు సేకరిస్తున్న ప్రభుత్వం

ర్యాంకింగ్‌లో వెనుకబడిన మన ఆలయాలు

- ఐదో స్థానంలో సింహాచలం దేవస్థానం, ఏడో స్థానంలో కనకమహాలక్ష్మి ఆలయం
- సదుపాయాలపై భక్తుల అసంతృప్తి
- సింహాచలంలో ప్రసాదం రుచిగా లేదని ఫిర్యాదులు
- కనకమహాలక్ష్మి ఆలయంలో పారిశుధ్యలోపం
- తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు సీఎస్ ఆదేశం





(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని ప్రధాన దేవాలయాల్లో సేవలపై భక్తులు సంతృప్తికరంగా లేరు. కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని సవరించుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తుల నుంచి తీసుకున్న అభిప్రాయాల ప్రకారం ఇచ్చిన ర్యాంకింగ్‌లో జిల్లాలోని ప్రధాన దేవాలయాలు రెండూ వెనుకబడి ఉన్నాయి.

సింహాచలం దేవస్థానం 5వ స్థానంలో ఉండగా, కనకమహాలక్ష్మి దేవస్థానం 7వ స్థానంలో ఉంది. వీటిపై చీఫ్ సెక్రటరీ విజయానంద్ గురువారం సమీక్షించారు. ఆ రెండు ఆలయాల్లో భక్తులకు మరింత మెరుగైన వసతులు లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు సూచించారు. సింహాచలం దేవస్థానానికి కొత్త ఈఓ వచ్చారని, సర్దుకుంటున్నారని, కనకమహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించి మరిన్ని చర్యలు చేపడతామని కలెక్టర్ సమాధానం ఇచ్చారు.

సర్వే ఎలా చేశారంటే...?

రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సూచిస్తోంది. దీనిపై ప్రజల నుంచి గత ఏడాది జూన్ నుంచి వివిధ అంశాలపై అభిప్రాయాలు తీసుకుంటోంది. దర్శనం సంతృప్తిగా జరిగిందా?, తాగునీరు, ఇతర మౌలిక వసతులు బాగున్నాయా?, ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా?, ఆలయ ప్రాంగణాల్లో పారిశుధ్యం ఎలా ఉంది?...అనే అంశాలపై అభిప్రాయాలు తీసుకుంటోంది. జాయింట్ కమిషనర్ స్థాయి అధికారి కలిగిన ఆలయాలను ఒక విభాగంలో, డిప్యూటీ కమిషనర్ స్థాయి కలిగిన ఆలయాలను మరో విభాగంలో చేర్చింది. ద్వారకా తిరుమల, శ్రీశైలం, శ్రీకాళహస్తి, సింహాచలం, ... మిగతా 6వ పేజీలో

సందడిగా పీటీఎం



అక్కయ్యపాలెం ఎన్జీవోస్ కాలనీలోని పాఠశాలలో మెగా పేరెంట్, టీచర్ సమావేశంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, కలెక్టర్ హరేంధిరప్రసాద్

- జిల్లాలోని 594 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్, టీచర్ సమావేశాలు
- ప్రతి విద్యార్థి ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించిన ఉపాధ్యాయులు
- స్థానిక శాసనసభ్యులు హాజరు

విశాఖపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్, టీచర్ సమావేశాలు సందడిగా జరిగాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ 585 ప్రభుత్వ, జడ్పీ, జీవీఎంసీ పాఠశాలలు, బీసీ/ఎస్సీ/ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, తొమ్మిది జూనియర్ కళాశాలల్లో విద్యా శాఖ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. బాల్య వివాహాలు నిర్మూలన, ఇతర విద్యా సంబంధ అంశాలపై చర్చించారు. అనంతరం తల్లిదండ్రుల నుంచి సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. రాష్ట్రంలో ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్న చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజులు అక్కయ్యపాలెం ఎన్జీజీవో కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్, టీచర్ సమావేశానికి హాజరయ్యారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు ... మిగతా 6వ పేజీలో

ఎకనామిక్ రీజియన్‌లో 20 లక్షల ఉద్యోగాలు

- అందుకు అనుగుణంగా కీలక రంగాలను అభివృద్ధి చేయాలి
- విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్) సీఈఓ యువరాజ్
- మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి
- 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మార్చాలనేది లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న వీఈఆర్ సీఈఓ యువరాజ్. హాజరైన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్, తదితరులు

విశాఖపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి):

విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్)లో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కీలక రంగాలను అభివృద్ధి చేయాల్సి ఉందని పరిశ్రమల శాఖ సెక్రటరీ, వీఈఆర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) యువరాజ్ అన్నారు. విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం ఈ ప్రాంత ఐఏఎస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నీతి ఆయోగ్ ... మిగతా 6వ పేజీలో

ఆర్‌వీఎన్‌ఎల్ ఈడీగా వేగి రాముნాయుడు



- స్వస్థలం అనకాపల్లి జిల్లా కస్పా జగన్నాథపురం

విశాఖపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్‌ఎల్) విశాఖపట్నం యూనిట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వేగి రామునాయుడు నియమితులయ్యారు. ఈయన స్వస్థలం అనకాపల్లి జిల్లా మాడుగుల మండలంలోని కస్పా జగన్నాథపురం. రామునాయుడు ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ (ఐఆర్‌ఎస్ఈ) 1993 బ్యాచ్‌కు చెందిన అధికారి. రైల్వే, జాతీయ రహదారుల నిర్మాణం, ఆర్‌వీఎన్‌ఎల్ ప్రాజెక్టుల పర్యవేక్షణ పనులను మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్నారు. గతంలో రామునాయుడు విశాఖపట్నం ఆర్‌వీఎన్‌ఎల్‌లో గ్రూపు జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించారు. ఆ సమయంలో మేజర్ ప్రాజెక్టులు, రైల్వే మౌలిక వసతుల పనులను చేపట్టారు. సంబల్‌పూర్-టిట్లాఘర్ రైల్వే లైన్ 182 కి.మీ. పొడవున విస్తరణ, ఖుర్దా రోడ్డులో ఎంఈఎంయు షెడ్ నిర్మాణం, విశాఖపట్నం వడ్లపూడిలో వ్యాగన్ వర్క్‌షాపు నిర్మాణం, సామర్లకోట నుంచి అచ్చంపేట వరకు 12.25 కిలోమీటర్ల జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించడం వంటి పనులు పర్యవేక్షించారు.

సింహాచలంలో ఇద్దరి ఆత్మహత్య

- ప్రైవేటు లాడ్జిలో ఘటన
- మృతులు గాజువాకకు చెందిన తల్లీ కుమారులు

ప్రైవేటు లాడ్జిలో గది అద్దెకు తీసుకున్న తల్లీ కుమారులు రెండు ఫ్యాన్లకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. - వార్త 8లో

స్టీల్ ప్లాంటులో మళ్లీ ఫూల్ ఐరన్?

- మూడు రోజుల్లో 2 వేల టన్నుల ఉత్పత్తి
- అది ఇనుము కింద పరిగణన
- స్టీల్ టన్ను రూ.50 వేలు
- ఫూల్ ఐరన్‌కు అందులో సగం కూడా రాదని వాదన
- ఉక్కు మంత్రిత్వశాఖ వద్దన్నా...ఎందుకు తయారుచేస్తున్నారో అర్థంకాని పరిస్థితి
- విచారణకు సీఐటీయూ డిమాండ్



విశాఖపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి):

స్టీల్‌ప్లాంటులో యాజమాన్యం నిర్ణయాల కారణంగా రోజుకొక కొత్త వివాదం తలెత్తుతోంది. ఇప్పుడు తాజాగా 'ఫూల్ ఐరన్' వెలుగులోకి వచ్చింది. బ్లాస్ ఫర్నేస్ (బీఎఫ్)లో తయారైన హాట్ మెటల్‌ను స్టీల్ మెల్టింగ్ షాప్ (ఎస్ఎంఎస్)నకు పంపించి, అక్కడ అవసరమైన కొన్ని పదార్థాలను జత చేసి స్టీల్‌గా మారుస్తారు. ఇది ఫినిష్డ్ ప్రొడక్ట్. బ్లాస్ట్‌ఫర్నేస్‌లో తయారయ్యే హాట్ మెటల్ సెమీ ఫినిష్డ్ ప్రొడక్టు. దీనిని ఇనుము కిందనే పరిగణిస్తారు. ఎస్ఎంఎస్‌కి వెళ్లిన తరువాత బయటకు వచ్చేది మాత్రమే 'స్టీల్'. దానికి మార్కెట్‌లో రేటు ఎక్కువ ఉంటుంది. హాట్ మెటల్‌ను వెంటనే వినియోగించుకోలేని పరిస్థితి ఉంటే దానిని అచ్చులుగా పోసి 'పిగ్ ఐరన్'గా మారుస్తారు. దానిని బ్లాకులుగా అమ్ముతారు. అచ్చులుగా పోయకుండా హాట్ మెటల్‌ను అత్యవసర పరిస్థితుల్లో ఇసుకలో పోస్తే... ... మిగతా 6వ పేజీలో

రహదారి నిర్మాణం నిలిపివేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

భీమునిపట్నం (రూరల్), డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) : సింగనబంద పంచాయతీలో ప్రైవేటు లేఅవుట్‌కు అనధికారికంగా వేస్తున్న రహదారి పనులను అధికారులు నిలిపివేశారు. 'ప్రైవేటు లేఅవుట్‌కు ప్రభుత్వ రహదారి' అన్న శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం వచ్చిన కథనానికి ఎమ్మెల్యే గంటా స్పందించారు. భీమిలి, ఆనందపురం మండలాల్లో జరిగిన మెగా పేరెంట్ - టీచర్ మీట్‌కు వచ్చిన ఆయన రహదారి విషయం గురించి జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడును అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఆ రహదారి వల్ల గ్రామస్తులకు ఎటువంటి ఉపయోగం లేదని కేవలం ప్రైవేటు లేఅవుట్‌కు మాత్రమే ఉపయోగమని చెప్పారు.స్పందించిన ఎమ్మెల్యే పంచాయతీ పరిధిలో జరుగుతున్నందున గ్రామ కార్యదర్శిని పనులు నిలుపుదల చేయాలని ఆదేశించడంతో పాటు పనులు చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈమేరకు కార్యదర్శి నళిని పనులు చేసున్న వారి వద్దకు వెళ్లి నిలుపుదల చేయాలని కోరగా వారు వినకపోవడంతో వాహనాల తాళాలు తీసుకోవడానికి ప్రయత్నించారు. దీంతో వారు పనులను నిలుపుదల చేసి వెళ్లిపోయారు.

సర్వీసు రోడ్లలో ట్రాఫిక్ ఇక్కట్లు



చంద్రంపాలెం హైస్కూల్ రోడ్డులో స్తంభించిన ట్రాఫిక్

మధురవాడ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మధురవాడలోని సర్వీసు రోడ్లు వాహనదారులకు నరకం చూపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోవడంతో పలువురు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా చంద్రంపాలెం హైస్కూల్ రోడ్డు, మధురవాడ ఎత్తు వంతెన వద్ద ఈ సమస్య ఎదురవుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వీసు రోడ్లపైకి వాహనాలతో వెళ్లాలంటే పలువురు భయపడుతున్నారు. పిల్లలను పాఠశాలలు, కళాశాలలకు తీసుకువెళ్లే వారి పరిస్థితి మరింత దయనీయంగా ఉంటుంది. ఈ రెండు సర్వీసు రోడ్లతో కేవలం ఇద్దరు మాత్రమే విధులు నిర్వర్తిస్తుండడంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సక్రమంగా జరగడం లేదన్న వాదన ఉంది.

9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

సింహాచలం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవళంలో ఈనెల 9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్టు దేవస్థానం ఈఓ ఎస్. సుజాత తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఏటా మాదిరిగానే ఈనెల 16న మధ్యాహ్నం 1 గంటకు నెల గంటతో ప్రారంభం కానున్న ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని కోయిల్ తిరుమంజనం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 9న మధ్యాహ్నం 1 నుంచి 4 వరకు స్వామివారి దర్శనాలు లభించవని, సాయంత్రం 4 నుంచి దర్శనాలు లభిస్తాయన్నారు.

సెల్ టవర్ పనులు నిలుపుదల చేయాలి

విశాలాక్షినగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 9వ వార్డు ఇందిరా ప్రియదర్శిని ఎస్సీ, ఎస్టీ కాలనీలోని కిరాణా షాపు వద్ద ఉన్న భవనంపై సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. శుక్రవారం కాలనీవాసులు సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్న భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ ఇందిరా ప్రియదర్శిని సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

గీతంలో డిమెన్షియా వ్యాధిపై సదస్సు

ఎండాడ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : దేశంలో 88 లక్షల మంది వృద్ధులు డిమెన్షియా వ్యాధితో ఇబ్బందులు పడుతున్నారని, భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.డిమెన్షియా ఇండియా అలెయన్స్, జిమ్సర్ ఆసుపత్రి, స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్, నిమ్ హేన్సు సెంటర్ ఫర్ బ్రెయిన్ రీసెర్చ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అలైడ్ సైన్సెస్, ప్రభుత్వ మానసిక ఆరోగ్య సంస్థ సంయుక్తంగా జిమ్సర్ వేదికగా శుక్రవారం నుంచి డెమెకాన్ - 2025 జాతీయ సదస్సులను ప్రారంభించాయి. రెండు రోజుల పాటు ఈ సదస్సులు జరగనున్నాయి. ఈ సందర్భంగా డిమెన్షియా అలెయన్స్ (డీఐఏ) అధ్యక్షురాలు డాక్టర్ రాధా మూర్తి మాట్లాడుతూ ఏపీలో డిమెన్షియా ప్రాబల్యం 7.7 శాతం ఉందని, 2036 నాటికి రాష్ట్రంలో దాదాపు 8 లక్షల మంది డిమెన్షియా బారిన పడే ప్రమాదం ఉందన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

భీమునిపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : భర్తతో గొడవ పడి ఆత్మహత్య చేసుకోవడానికి భీమిలి బీచ్‌కు వచ్చిన వివాహితకు పోలీసులు కౌన్సిలింగ్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. నగరంలోని ఎన్ఏడీ ప్రాంతానికి చెందిన స్వాతి భర్తతో గొడవ పడి ఆత్మహత్య చేసుకోవడానికి ఆర్కే బీచ్‌కు వెళ్లింది. అక్కడ జనాలు ఎక్కువగా ఉండడంతో భీమిలి బీచ్‌కు వచ్చింది. సముద్రం దగ్గరకు ఆమె జోరుగా వెళ్ల డాన్ని గమనించిన వ్యక్తి 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆమెను స్టేషన్‌కు తీసుకువెళ్లి వివరాలు ఆరా తీశారు. భర్త ప్రసాద్‌కు ఫోన్ చేసి అప్పగించారు.

ఇంకెన్నాళ్లీ మహా దోపిడీ!?

... 5వ పేజీ తరువాయి

ఉంచేందుకు వంద లీటర్లు, రెండు వందల లీటర్లు సామర్థ్యం కలిగిన ప్లాస్టిక్ డ్రమ్ములను కొనుగోలు చేశామని, వాటికి బిల్లు చెల్లించాలని గత స్టాండింగ్ కమిటీ సమావేశంలో పొందుపరిచారు. వంద లీటర్ల డ్రమ్ము రూ.1,200కు, 200 లీటర్ల డ్రమ్ము రూ.రెండు వేలకు కొన్నట్టు చూపించారు. వందల సంఖ్యలో డ్రమ్ములు కొన్నట్టు చూపించి సుమారు రూ.25 లక్షలు డ్రా చేసేశారు. వాస్తవంగా 200 లీటర్ల డ్రమ్ము మార్కెట్‌లో రూ.వెయ్యికే లభిస్తుంది. అదే హోల్‌సేల్‌గా వందల డ్రమ్ములను ఒకేసారి కొంటే రూ.650కే దొరుకుతాయి. అయినా, స్టాండింగ్ కమిటీ సభ్యులు మాత్రం ఆయా అంశాలకు ఆమోదం తెలపడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా యోగాంధ్ర సందర్భంగా బీచ్‌రోడ్డు, ఏయూ మైదానం వంటి చోట్ల ఏర్పాటుచేసిన బయో టాయ్‌లెట్లకు రూ.16 వేలు చొప్పున సుమారు రూ.1.6 కోట్లు కాంట్రాక్టర్‌కు చెల్లించే అంశాన్ని శనివారం జరిగే స్టాండింగ్ కమిటీ అజెండాలో చేర్చారు.ఇదే బయో టాయిలెట్లను గిరి ప్రదక్షిణకు ఏర్పాటు చేశారంటూ గత స్టాండింగ్ కమిటీ సమావేశం అజెండాలో పెట్టి, ఒక్కోదానికి రూ.5,900 చొప్పున అద్దె చెల్లించేందుకు ఆమోదం తెలిపారు. ఇప్పుడు ఏకంగా మూడు రెట్లు అద్దె పెంచుతూ అధికారులు ప్రతిపాదనలు తయారుచేశారు. ఆయా పనులన్నీ టెండర్ పద్ధతిలో కాకుండా నామినేషన్‌పై అస్మదీయులకు అధికారులకు కట్టబెట్టారనే ప్రచారం జరుగుతోంది.పనుల విలువను భారీగా పెంచి బిల్లు పెట్టినా అభ్యంతరం చెప్పకుండా స్టాండింగ్ కమిటీకి ప్రతిపాదించడానికి కారణం అధికారులకు వాటాలు అందడమేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటువంటి వ్యవహారాలపై కమిషనర్ కేతన్‌గార్గ్ సీరియస్‌గా దృష్టిసారించపోతే ప్రజాధనం దుర్వినియోగం అవుతూనే ఉంటుంది.

వన్డే వార్

... 5వ పేజీ తరువాయి

సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది. కాగా ఇరుజట్లు శుక్రవారం స్టేడియంలో సాధన చేశాయి.దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాధన చేయగా, భారత్ ఆటగాళ్లు సాయంత్రం నెట్ ప్రాక్టీస్ చేశారు. కాగా మ్యాచ్ శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం కానుంది.



పద్మనాభం కేజీబీవీలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఆనందరావు



భీమిలిలో సమావేశం నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఉన్నత పాఠశాల హెచ్ఎం రమణను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే గంటా



ఆనందపురంలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా

విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- అట్టహాసంగా పేరెంట్ - టీచర్స్ మీట్
- భీమిలిలో సమావేశం నిర్వహణ పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి

ఆనందపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెగా పేరెంట్ - టీచర్ మీట్ సమావేశాలు అట్టహాసంగా జరిగాయి. ఆనందపురం కేజీబీవీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యాలయాన్ని మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతానన్నారు. బాలికలకు అవసరమైన మౌలిక వసతులను సొంత నిధులతో సమకూరుస్తున్న ఘట్టమనేని సుభాశ్ చంద్రబోస్‌ను అభినందించారు. తొలుత ఆయన పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బుద్ధుడు, మదర్ థెరెస్సా విగ్రహాలను ఆవిష్కరించారు. అలాగే విద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగమణి, కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, తాత్రాజు అప్పారావు, గంట్రెడ్డి స్వామినాయుడు, బీఆర్‌బీ నాయుడు, రౌతు వెంకట్రావు, పాలవలస అప్పలరాజు, బలిరెడ్డి మల్లికార్జునరావు, మహంతి శివాజీ, రాము, పాండ్రంకి అప్పలరాజు పాల్గొన్నారు.

చంద్రంపాలెం పాఠశాలలో..

కొమ్మాది : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆరో వార్డు టీడీపీ అధ్యక్షుడు గరే గురునాథ్ అన్నారు.చంద్రంపాలెం, పీఎంపాలెం, కొమ్మాది పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, వార్డు టీడీపీ అధ్యక్షుడు నాగోతి సత్యనారాయణ, విద్యా కమిటీ అధ్యక్షుడు అచ్యుతరావు, గొల్లంగి ఆనందబాబు, దాసరి శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం వెంకట్రావు పాల్గొన్నారు. అలాగే ఐదో వార్డులోని రాజీవ్‌గృహకల్ప, బొట్టవానిపాలెం, నగరంపాలెం, బొరవానిపాలెం ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ హేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశాల్లో వార్డు టీడీపీ అధ్యక్షుడు నాగోతి సత్యనారాయణ, బోయి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు. బక్కన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు పోతిన రఘు, విద్యా కమిటీ చైర్మన్ దివ్య, జనసేన నాయకులు పాల్గొన్నారు. పీఎంపాలెం ఆర్‌హెచ్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

సునీల్‌శర్మ కాలనీలో..

మధురవాడ : విద్య మనిషిలోని జ్ఞానాన్ని వెలిగించి సమాజంలో ఉన్నతంగా నిలబెడుతుందని ఏడో వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ అన్నారు. సునీల్‌శర్మ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. పాత మధురవాడమెట్ట, ఎన్‌జీఓ కాలనీ, వాంబేకాలనీ, స్వతంత్రనగర్ కాలనీల్లోని పాఠశాలల్లో కూడా సమావేశాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకట్రావు, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాశరావు, టీడీపీ నాయకులు నాగోతి శివాజీ, మోహన్ కృష్ణ, అచ్చుత్, పాల్గొన్నారు.

రాయిపాలెంలో..

తగరపువలస : జీవీఎంసీ రెండో వార్డు పరిధిలోని రాయిపాలెం ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్, టీచర్ సమావేశం జరిగింది. వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వలందపేట, సంగివలస, తదితర ప్రాథమిక పాఠశాలల్లో కూడా సమావేశాలు జరిగాయి. 1వ వార్డు సంతపేటలో హెచ్ఎం స్వామి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.

భీమిలి రూరల్ మండలంలో..

భీమునిపట్నం (రూరల్) : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెగా పేరెంట్, టీచర్ సమావేశాలు అట్టహాసంగా జరిగాయి. లక్ష్మీపురంలో హెచ్ఎం డి. సత్యారావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి 400 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ శంకరరావు, కె. రమణ, గాడు తాతినాయుడు పాల్గొన్నారు. తాటితూరు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం డొకర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు..

పద్మనాభంలో...

పద్మనాభం/పద్మనాభం రూరల్ : విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరు కోవడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహ కారం కూడా అవసరమని తహశీల్దారు ఆనందరావు, ఎంపీపీ రాంబాబు తెలిపారు. పద్మనాభం కేజీబీవీ, జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీట్ సమావేశాల్లో వారు మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఏఎంసీ చైర్మన్ కె. రామస్వామినాయుడు, డిప్యూటీ ఎంపీడీఓ రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు కె. నగేశ్ కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు కె. లక్ష్మి, నాయకులు సన్యాసిరావు, పద్దు, ఎర్నాయుడు, మహేష్, రాము, ప్రిన్సిపాల్ గ్రేస్‌లిల్లీ, హెచ్ఎం బాలామణి విద్యా కమిటీ చైర్మన్ నాగలక్ష్మి పాల్గొన్నారు. రెడ్డిపల్లి, మద్ది పాఠశాలల్లో కూడా సమావేశాలు జరిగాయి. రెడ్డిపల్లిలో జగదీశ్‌బాబు, జ్యోతి దంపతులు విద్యార్థులకు కంచాలు, గ్లాసులు అందించారు.

ఎండాడలో..

ఎండాడ : విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని 8వ వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావు అన్నారు. ఎండాడ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చెట్టుపల్లి సన్యాసిరావు, శాఖరీ శ్రీనివాస్, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జోడుగుళ్లపాలెం పాఠశాలలో జరిగిన సమావేశంలో 9వ వార్డు టీడీపీ అధ్యక్షుడు సుబ్బరాజు, ఉమ్మడి సుజాత, హెచ్ఎం ప్రమీలా పాల్గొన్నారు.

నిర్వహణపై ఎమ్మెల్యే అసంతృప్తి

భీమునిపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్, టీచర్సు మీటింగ్‌ను పదిమందితో తూతూమంత్రంగా నిర్వహిస్తే క్షమించేది లేదని ఎమ్మెల్యే గంటా హెచ్చరించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంయుక్తంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్,హైస్కూల్ హెచ్ఎం రమణను పిలిచి ఎంతమంది విద్యార్థులున్నారని, ప్రశ్నించగా వెయ్యి మంది ఉన్నారని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతమంది విద్యార్థులు ఉంటే కేవలం పది శాతం కూడా తల్లిదండ్రులు హాజరుకాకపోవడానికి కారణం ఏమిటని వారిని నిలదీశారు. తల్లులు ఎందరు వచ్చారు ?. తల్లిదండ్రులు ఇద్దరూ కలిసి ఎందుకు వచ్చారని ప్రశ్నించగా కేవలం ఒక జంట మాత్రమే వచ్చామని నిలబడ్డారు.దీంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎంతో ఉన్నతాశయంతో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తూ, పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తుంటే ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. రాష్ట్రంలో చంద్రంపాలెం పాఠశాలకు ఎంతోపేరు తీసుకువస్తున్నాం, అలాగే, వందేళ్ల చరిత్ర ఉన్న ఈ పాఠశాలను కూడా అంతేస్థాయిలో అభివృద్ధి చేద్దామని భావిస్తే ఆపరిస్థితులు ఇక్కడ కనిపించడం లేదన్నారు. స్టూడెంట్స్, టీచర్స్, పేరెంట్స్ ముగ్గురు సమన్వయంతో కృషి చేస్తేనే ఈ సమావేశాల ఆశయం నెరవేరుతుందన్నారు. విద్యా కమిటీ చైర్మన్ కూడా రాకపోవడం దారుణమని, ఆయన స్థానంలో మరొకరిని ఎన్నుకోవాలని సూచించారు. పిల్లల భవిష్యత్ పట్ల తల్లిదండ్రులు ఒక రోజు కేటాయించకపోతే ఎలా అని ప్రశ్నించారు. భవిష్యత్‌లో ఇటువంటివి పునరావృత్తం కాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు పైల రామారావు, జోనల్ కమిషనరు ఒమ్మి అయ్యప్పనాయుడు, కార్పొరేటర్ గాడు చిన్నికుమారిలక్ష్మి, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి నూకరాజు, 3వ వార్డు అధ్యక్షుడు గొలగాని నరేంద్రకుమార్, కార్యదర్శి కనకల అప్పలనాయుడు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



మహిళల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం భీమిలి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనరు అయ్యప్పనాయుడు, తహశీల్దార్ రామారావు, ఏఈ సురేశ్, కార్పొరేటర్ చిన్నికుమారిలక్ష్మి, నాయకులు గంటా నూకరాజు, గొలగాని నరేంద్రకుమార్, గాడు అప్పలనాయుడు, కనకల అప్పలనాయుడు పాల్గొన్నారు. కాగా కొత్తగా నిర్మించిన లాల్‌బహదూర్‌శాస్త్రి మార్కెట్‌లో వెజిటబుల్ మార్కెట్‌కు షెడ్లు నిర్మించి, వెంటనే అప్పగించాలని వ్యాపారులు నిమ్మకాయల భాస్కరరావు, గుండాసు శంకర్ కోరారు. అప్పికొండ వీధిలో సీసీ రోడ్లు, కాలువలు పాడయ్యాయని, మరమ్మతులు చేపట్టాలని సురేంద్రనాథ్ విన్నవించారు. గొల్లకుమ్మరిపాలెం శ్మశాన వాటికలో షెడ్లు, నీరు, ప్రహరీ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆవాల సూరిబాబు కోరారు. నేరెళ్లవలస కాలనీలో వాటర్ ట్యాంక్‌ను శుభ్రపరచాలని, అలాగే ట్యాంకర్ మరమ్మతులు చేయాలని చిట్టిబోయిన రాము తెలిపారు.

'జల్ జీవన్' పనులను త్వరగా పూర్తి చేయాలి : ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వాసురాజు

భీమునిపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలో జరుగుతున్న జల్ జీవన్ మిషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ వాసురాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సురపతి దుర్గాలమ్మ మాట్లాడుతూ అన్నవరం గ్రామంలో జల్ జీవన్ మిషన్ ద్వారా కొన్ని ఇళ్లకు మాత్రమే నీరు అందుతుందని, అది కూడా అరకొరగా వస్తుందని తెలిపారు. ఎర్రయ్యపాలెంలో పనులు పూర్తి కాలేదన్నారు. టి.నగరపాలెం, రేఖవానిపాలెం సర్పంచులు పొట్నూరు ఛాయా గౌతమి, సమ్మిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ పంచాయతీల్లో కూడా పనులు నత్తనడకన సాగుతున్నాయని చెప్పారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ టి.నగరపాలెం గోస్తనీ పరీవాహక ప్రాంతంలో ఉన్న తాగునీటి వనరులను అదే గ్రామానికి వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే చిప్పాడ, అన్నవరం, పెదనాగమయ్యపాలెం గ్రామాలకు కూడా రక్షిత మంచినీరు అందించాలని కోరారు. సమావేశంలో తహశీల్దార్ రామారావు, ఐసీడీఎస్ పీఓ శ్రీదేవి, ఉద్యానవన శాఖాధికారి భాను, జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, ఎంపీడీవో నరసింహారావు, ఈవోపీఆర్డీ రమేష్‌నాయుడు, ఎంఈవో శివరాణి, డీఈ దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంటులో మళ్లీ పూల్ ఐరన్?

... 5వ పేజీ తరువాయి

దానిని 'పూల్ ఐరన్' అంటారు. దీనిని తుక్కు కింద వ్యాపారులకు విక్రయిస్తారు. ఇలాంటి అమ్మకాల్లో వ్యాపారుల నుంచి యాజమాన్య ప్రతినిధులకు భారీ కమీషన్లు వస్తాయనే ప్రచారం ఉంది. అందుకని కొన్ని సందర్భాల్లో పూల్ ఐరన్‌ను తెర వెనుక నుంచి ప్రోత్సహిస్తారు. అయితే ఉక్కు మంత్రిత్వ శాఖ స్టీల్‌ప్లాంటులో పూల్ ఐరన్ ఉత్పత్తి చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. దాంతో గత నాలుగేళ్లుగా ఆ ప్రస్తావన లేదు. గత మూడు రోజుల నుంచి ప్లాంటులో తిరిగి పూల్ ఐరన్ తయారుచేస్తున్నారు. సీఐటీయూ ప్రతినిధి సీహెచ్ నరసింగరావు సమాచారం ప్రకారం...ఈ నెల రెండో తేదీన 300 టన్నులు, 3వ తేదీన 1,200 టన్నులు, 4వ తేదీన 600 టన్నులు పూల్ ఐరన్ ఉత్పత్తి చేశారు. మొత్తం 2 వేల టన్నులు. దీనిని స్టీల్‌గా మారిస్తే టన్నుకు రూ.50 వేల ధర వస్తుంది. అదే పూల్ ఐరన్ అయితే అందులో సగం కూడా రాదు. ఇన్నాళ్లూ లేనిది ఇప్పుడు పూల్ ఐరన్ ఎందుకు తయారుచేస్తున్నారో విచారణ చేసి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యల వల్లే ప్లాంటుకు నష్టాలు వస్తున్నాయని, ఇది యాజమాన్యం నిర్ణయమని, పూర్తిస్థాయి ఉత్పత్తికి ముడి పదార్థాలు అందుబాటులో లేని సమయంలో ఇలాంటి పూల్ ఐరన్ తయారు చేయడం నష్టదాయకమని, దీనిపై ఉక్కు మంత్రిత్వ శాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని నరసింగరావు కోరుతున్నారు.

19 వేల టన్నుల లక్ష్యం వల్లనే...

బ్లాస్ట్ ఫర్నేస్‌ల ద్వారా రోజుకు 19 వేల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేయాలని యాజమాన్యం లక్ష్యం నిర్దేశించింది. ఆ మేరకు వాటి వద్ద కింద మీద పడి ఉత్పత్తి సాధిస్తున్నారు. దానిని ఎస్ఎంఎస్‌లో ప్రాసెస్ చేస్తేనే ఆ మేరకు స్టీల్ ఉత్పత్తి జరుగుతుంది. అయితే ఎస్ఎంఎస్ విభాగంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నాయి. అవి రోజుకు 19 వేల టన్నుల హాట్ మెటల్‌ను ప్రాసెస్ చేయలేకపోతున్నాయి. దాంతో బ్లాస్ట్ ఫర్నేస్‌ల నుంచి వచ్చే హాట్ మెటల్‌ను 'పూల్ ఐరన్'గా మారుస్తున్నారు. లక్ష్యానికి తగినట్టు ఎస్ఎంఎస్‌ను సిద్ధం చేయకుండా బీఎఫ్‌లో 19 వేల టన్నులు తీయడం వల్ల ఈ నష్టం వస్తోందని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. యాజమాన్యం రోజుకు 19 వేల టన్నులు ఉత్పత్తి తీస్తామని ఉక్కు మంత్రిత్వ శాఖకు హామీ ఇచ్చిందని, అలా చేస్తేనే నాలుగో క్వార్టర్‌కు నిధులు వస్తాయని, అందుకే ఇక్కడ పూల్ ఐరన్ ద్వారా నష్టాలు వస్తున్నా..బయటకు చెప్పడం లేదని అంటున్నారు. ఆర్థిక సాయం కోసం, ఇచ్చిన మాట కోసం నష్టాలు వచ్చే పరిస్థితిని యాజమాన్యమే కల్పిస్తోందని, దీనిపై ఉన్నత స్థాయి విచారణ చేయాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోంది.

సందడిగా పీటీఎం

... 5వ పేజీ తరువాయి

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులతో ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నడుపూరు ఉన్నత పాఠశాలలో, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందపురం కేజీబీబీ, భీమిలి జూనియర్ కళాశాల, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు శ్రీహరిపురం, ఆర్ఆర్‌పేటలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పెందుర్తి ఉన్నత పాఠశాల, దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణశ్రీనివాస్ ప్రకాశరావుపేట, డాబాగార్డెన్స్‌లోని జీవీఎంసీ పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్, టీచర్ సమావేశాలకు హాజరయ్యారు. సమావేశాలను డీఈవో ప్రేమ్‌కుమార్, సమగ్రశిక్షా ఏపీసీ చంద్రశేఖరరావు పర్యవేక్షించారు.

15 విమానాలు రద్దు

గోపాలపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : విశాఖ విమానాశ్రయం నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు వెళ్లాల్సిన 14 ఇండిగో విమాన సర్వీస్‌లతో పాటు ఒక అంతర్జాతీయ విమాన సర్వీస్‌ను సాంకేతిక కారణాలతో శుక్రవారం రద్దు చేశారు. వీటిలో విశాఖ-హైదరాబాద్,విశాఖ-బెంగళూరు, విశాఖ-చెన్నై, విశాఖ-కోల్‌కత్తా, విశాఖ-ఢిల్లీ, విశాఖ-ముంబై, విశాఖ-తిరుపతి, విశాఖ-అబుదాబి, సర్వీసులు ఉన్నాయి.

కష్టమర్ల ఆధార్ నంబర్‌లతో సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు

ఎండాడ (విశాఖపట్నం), డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కష్టమర్లను మోసం చేసి, వారి ఆధార్ నంబర్లతో సిమ్‌కార్డులు తీసుకుని, సైబర్ నేరగాళ్లకు అందిస్తున్న పది మందిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన పాయింట్ ఆఫ్ సేల్ (పీవోఎస్) ఏజెంట్లు తమ వద్దకు సిమ్ కార్డుల కోసం వచ్చిన వారి నుంచి ఐరిస్, ఆధార్ కార్డుల నకళ్లు తీసుకుంటారు. ఐరిస్ సరిగా పడలేదంటూ మరోసారి తీసుకుని, వారు వెళ్లిపోయిన తరువాత మరో సిమ్‌ను యాక్టివేట్ చేసేవారు. వాటిని సైబర్ నేరగాళ్లకు అందిస్తున్న విషయం పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. ఈ నేపథ్యంలో నిడదవోలుకు చెందిన ఇద్దరు వొడాఫోన్ డిస్ట్రిబ్యూటర్లతో పాటు కృష్ణా జిల్లా పెడన ప్రాంతానికి చెందిన ఎయిర్‌టెల్ డిస్ట్రిబ్యూటర్, నలుగురు ఏజెంట్లు, గుంటూరు జిల్లా చెరుకుపల్లిలో నకిలీ జియో సిమ్ కార్డులను యాక్టివేట్ చేస్తున్న మరో ముగ్గురిని అరెస్టు చేసి, శుక్రవారం కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించారు

ఎకనామిక్ రీజియన్‌లో 20 లక్షల ఉద్యోగాలు

... 5వ పేజీ తరువాయి

సూచనల మేరకు 21,880 చ.కి.మీ. విస్తీర్ణంలో వీఈఆర్ ప్రాజెక్టును ప్రతిపాదించారన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాల అభివృద్ధి ధ్యేయంగా ఇది ఏర్పాటైందన్నారు. దీనిని 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మార్చాలనేది సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన లక్ష్యంగా పేర్కొన్నారు. దీనిని సాధించడానికి పోర్టుల ద్వారా వ్యాపార అవకాశాలు విస్తృతం చేయడం, ఐటీ హబ్‌లు, ఇన్నోవేషన్ కేంద్రాల అభివృద్ధి, వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను బలోపేతం చేయడం, పర్యాటక రంగాన్ని విస్తృతంగా ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను పెంపొందించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రైల్వే, రోడ్లు, పోర్టులను అభివృద్ధి చేయడం వంటివి ప్రణాళికలో పొందుపరిచామన్నారు. విశాఖపట్నం ప్రస్తుతం ప్రధానంగా పోర్టులు, భారీ పరిశ్రమలు, ప్రత్యేక ఆర్థిక మండళ్లు, సముద్ర ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా బలోపేతంగా ఉందన్నారు. మిగిలిన రంగాలను కూడా సీఎం చంద్రబాబు ఆదేశం మేరకు ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ ప్రతినిధి ఎస్.కిశోర్, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కమిషనర్ రమేశ్, కార్యదర్శి మురళీకృష్ణ, సీయూపీ శిల్ప, ఈఈలు భవానీశంకర్, మధుసూదనరావు పాల్గొన్నారు.

గుడి... వెనుకబడి

... 5వ పేజీ తరువాయి

కాణిపాకం, అన్నవరం, విజయవాడ కనకదుర్గ గుడి మొదటి విభాగంలో ఉన్నాయి. ఈ ఏడు ఆలయాలకు భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాల ప్రకారం ర్యాంకింగ్ ఇవ్వగా సింహాచలం ఐదో స్థానంలో నిలిచింది. ప్రసాదం తాజాగా, రుచిగా లేదని తెలియడంతో ఆరు ర్యాంక్ వచ్చింది. తాగునీరు, మౌలిక వసతులు, పారిశుధ్యం విషయంలో 5వ ర్యాంకు, దర్శనాల్లో 4వ ర్యాంకు వచ్చింది. దీంతో సింహాచలంలో ప్రసాదం నాణ్యత పెంచాలని, వసతులు మెరుగుపరచాలని సీఎస్ విజయానంద్ సూచించారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో

డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారి కలిగిన ఆలయాల విభాగంలో కనకమహాలక్ష్మి ఆలయం ఉంది. రాష్ట్రంలో 14 ఆలయాలను ఈ విభాగంలో చేర్చి అభిప్రాయాలు తీసుకున్నారు. ఓవరాల్‌గా చూసుకుంటే కనకమహాలక్ష్మి ఆలయం 7వ స్థానంలో నిలిచింది. భక్తులకు దర్శనాలు కల్పించడంలోను అదే 7వ ర్యాంక్ వచ్చింది. తాగునీరు, వసతుల విషయంలో 6వ ర్యాంకు, ప్రసాదం రుచి, నాణ్యతలో 6, పారిశుధ్యం విషయంలో 5వ ర్యాంకు వచ్చాయి. ఈ ఆలయంలో సమన్వయలోపం ఉందని అధికారులు గుర్తించారు. తాజాగా గురువారం జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కూడా ఇతర విభాగాల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని ఈఓ శోభారాణికి సూచించారు. కలెక్టర్ కూడా రెండుసార్లు ఆలయాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. మరింత ఫోకస్ పెడతామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ గురువారం జరిగిన సమీక్షలో సీఎస్ విజయానంద్‌కు చెప్పారు.

విద్యా ప్రమాణాల మెరుగుకు పీటీఎంలు దోహదం

» ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



ఆరిలోవ : తోటగరువు జడ్పీహెచ్ స్కూలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి



మద్దిలపాలెం : మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు

ఆరిలోవ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రతి పాఠశాలలో పేరెంట్స్-టీచర్స్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు విద్యా ప్రమాణాల మెరుగుకు దోహదపడతాయని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పీటీఎం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటువంటి సమావేశాల వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య చక్కని సంబంధం ఏర్పడుతుందని, ఇది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపకరిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లోనూ విద్యార్థులు నైపుణ్యం సంపాదించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అనుగుణంగా విద్యాబోధన సాగించాల్సిన అవసరాన్ని ఉపాధ్యాయులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయురాలు గరిమెళ్ల దుర్గాభవానీ, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీరాజశేఖర్, నాయకులు గాడి సత్యం, బుడుమూరు గోవింద్, క్యాటరింగ్‌రాజు, ఎం.రాజారావు, మూది అప్పారావు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలునృత్యాలు అలరించారు. అలాగే గాంధీనగర్‌లో గల మండల ప్రాథమిక పాఠశాలలో 11వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి రాగతి అచ్యుతరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రభుత్వ కల్పించే అవకాశాలు, అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రయోజకులుగా ఎదగాలన్నారు.

పెదగదిలిలోని మండల ప్రాథమిక పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం, శ్రీకృష్ణాపురంలో గల అంబేడ్కర్ గురుకులంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ కార్యక్రమంలో వ్యాయామ విద్యకు సంబంధించి వ్యాయాయ ఉపాధ్యాయుడు సాగర్ ప్రదర్శించిన ఫ్లెక్సీలు, క్రీడలకు ఉపయోగించే ఉపకరణాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రిన్సిపాల్ మురళి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యారులు పాల్గొన్నారు.

అభ్యసన, దిక్సూచి విధానమే కీలకం

- ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు

మద్దిలపాలెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : విద్యాలయాల్లో అభ్యసన, దిక్సూచి విధానం విద్యార్థుల ఆరోగ్యం, సామర్థ్యాలను పెంపొందిస్తున్నాయని శాసన మండలి ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీరావు పేర్కొన్నారు. డాక్టర్ వీస్ కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న అభ్యసన, దిక్సూచి వలన విద్యార్థుల నైపుణ్యాల గుర్తింపు ద్వారా ఉపాధి కల్పనకు విశేషంగా దోహదపడుతుందన్నారు. మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాలు ప్రభుత్వం పటిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. విద్యారంగంలో పరివర్తనకు నాంది పలుకుతున్న పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యదక్షతలతో విద్యాలయాల్లో వినూత్న కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

జిల్లా ఇంటర్ విద్యాధికారి పి.ఉమారాణి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సంకల్ప-26 కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. వెనుకబడిన విద్యార్థులను ఉత్తీర్ణత సాధించేలా ముఖ్య ప్రశ్నలను సాధన చేయిస్తున్నామన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ బి.సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు విధిగా కళాశాలలకు పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనా ఉందన్నారు. తమ విద్యార్థులకు పూర్తి స్థాయిలో బోధన అందిస్తున్నామని, అలాగే మౌలిక వసతులు కల్పించామన్నారు. సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీవీఎంసీ టెండర్లలో అవినీతి

» కాంట్రాక్టర్లతో అధికారుల కుమ్మక్కు » స్టాండింగ్ కమిటీ సభ్యుల తీరుపై అనుమానాలు

» మెకానికల్ విభాగంపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

» జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్



విలేకరులతో మాట్లాడుతోన్న కార్పొరేటర్ మూర్తి యాదవ్

సిరిపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీలో అవినీతికి అడ్డుకట్ట వేయాలని, మెకానికల్ విభాగంలో నిర్వహించే టెండర్ల వ్యవహారంపై విజిలెన్స్ విచారణ జరిపించాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల ముసుగులో కోట్లాది రూపాయల ప్రజాధనం కాజేసేందుకు స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో కొన్ని అంశాలను పొందుపరిచారని ఆరోపించారు. 2024, డిసెంబరులో నిర్వహించిన యోగాంధ్ర పనులకు ఏడాది తరువాత ఎటువంటి చర్చ లేకుండానే బిల్లులు చెల్లింపునకు ఆమోదం తెలిపేలా పెట్టిన అంశాలపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. బయోటాయ్‌లెట్లు ఏకంగా రూ.1.83 కోట్లు చెల్లిస్తున్నారని, దీనిలో కొంతమంది స్టాండింగ్ కమిటీ సభ్యుల కమిషన్ భాగోతం ఉందన్నారు. బీచ్ రోడ్డులో జీవీఎంసీ స్థలాన్ని ఆక్రమించిన సిల్వర్ స్పూన్ రెస్టారెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, టెండర్ పేరుతో ఆ స్థలాన్ని వారికే కట్టబెట్టడంలో ఎవరి ప్రయోజనం ఉందో బహిర్గతం చేయాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో బండరాయి పగులగొట్టేందుకు రూ.12 లక్షలు ఖర్చు అయిందని చెప్పడం నమ్మశక్యంగా లేదన్నారు. కొంతమంది స్టాండింగ్ కమిటీ సభ్యులు కమిషన్లకు కక్కుర్తిపడి, కాంట్రాక్టర్లతో మిలాఖత్ అవుతూ జీవీఎంసీ నిధులను కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలాంటి పనులతో కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందన్నారు. మెకానికల్ విభాగంలో అవినీతి పేరుకుపోయిందని, తమకు నచ్చిన సంస్థలకు పనులు కట్టబెడుతున్నారని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించాలన్నారు. బ్లాక్ లిస్టులో పెటాల్సిన రాసా సంస్థకు మెకానికల్ విభాగం అధికారులు ఎందుకు కొమ్ముకాస్తున్నారని ప్రశ్నించారు. స్వీపింగ్ మిషన్ల టెండర్లు ఏడాదికోమారు కాకుండా నెల నెలా నిర్వహించడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు.440 జీవీఎంసీ వాహనాల ఇన్సూరెన్స్ ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ ఇన్సూరెన్స్‌కు ఇస్తుండగా, ఇప్పుడు ఆ సంస్థను కాదని, గత ప్రీమియంకు రెట్టింపు మొత్తంలో నిధులు చెల్లించేలా ఓ ప్రైవేటు కంపెనీకి అప్పగించేందుకు సిద్ధమౌతుండటం సరైంది కాదన్నారు. ఈ అంశాలపై సమగ్ర వివరాలతో కూటమి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు చెప్పారు.

ఉక్కు సహాయమంత్రితో సీ ప్రతినిధుల భేటీ



మంత్రి శ్రీనివాసవర్మతో సమావేశమైన ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంటు ఉద్యోగులకు ఉత్పత్తి ఆధారిత వేతనాలపై ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని ఉక్కు శాఖ సహాయమంత్రి శ్రీనివాసవర్మను ఉక్కు అధికారుల సంఘం (సీ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాటం చంద్రరావు, కేవీడీ ప్రసాద్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి స్టీల్‌ప్లాంటును సెయిల్‌లో విలీనం చేయాలని కోరారు. ఆర్థిక ప్యాకేజీ ఇచ్చిన తరువాత ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడపడంలో అధికారు లు విఫలమయ్యారన్నారు. బకాయి వేతనాలు చెల్లించాలని, పదవీ విరమణ ఉద్యోగులకు పూర్తి చెల్లింపులు చేయాలని కోరారు. యువ ఉద్యోగులు రాజీనామా చేసి వెళ్లిపోతున్నారని, ఇదే కొనసాగితే ప్లాంటు మనుగడకే ముప్పు వాటిల్లుతుందన్నారు. వీటిపై కేంద్ర మంత్రి కుమారస్వామితో చర్చిస్తానని మంత్రి హామీఇచ్చారన్నారు.

18న తపాలా అదాలత్

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 18న ఎంవీపీ కాలనీ బస్ కాంప్లెక్స్ సమీపంలోని పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయంలో తపాలా అదాలత్ నిర్వహించనున్నట్టు తపాలా శాఖ సహాయ సంచాలకులు కేవీడి సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. తపాలా సర్వీసులకు సంబంధించిన ప్రత్యేక, వ్యక్తిగత ఫిర్యాదులు మాత్రమే ఈ అదాలత్‌లో చర్చిస్తారని, శ్రీకాకుళం, పార్వతీపురం, మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల పరిధిలోని తపాలా వినియోగదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు ఈ నెల 15లోగా 120వ తపాలా అదాలత్ శీర్షికతో 'కేవీడీ సాగర్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం, విశాఖపట్నం 530017' చిరునామాకు పంపించాలని పేర్కొన్నారు. గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించలేమని ఆయన పేర్కొన్నారు.

సినిమా గైడ్

- **ఆంధ్రా కింగ్ తాలూకా** : శరత్, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం),
- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలనీ** : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ),
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **ది గర్ల ఫ్రండ్** : శ్రీకన్య, కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 38, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 46,గుత్తి/రవి వంకాయలు 46, బెండకాయలు 58, పచ్చిమిర్చి 40, బజ్జి పకోడి మిర్చి 58, కాకరకాయలు 48, బీరకాయలు 46, ఆనపకాయ 24,కాలీఫ్లవర్ 32, క్యాబేజి 20, క్యారెట్ 54, దొండకాయలు 32, బంగాళదుంపలు 18, కాప్సికమ్64, అరటి కాయ (పె) 7,మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 62, బరబాటి 42, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 50, బద్ద చిక్కుడు 40, దోస కాయలు 22, పోటల్స్ 54, వె ల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 35, బీట్‌రూట్ 44, బీన్స్ (పెన్సిల్) 56, కీరదోస 22, కాప్సికమ్ 66, పొట్ల కాయ (పెద్దది) 26, చేమదుంపలు 26, చిలగడదుంపలు 32, కంద దుంప 50, దేముడు చిక్కుడు 60, గ్రీన్‌పీస్ బటాని 90, గోరు చిక్కుడు 50, కూర పెండలం 38, పనసపొట్టు 200, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 66, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 80, కర్రపెండలం 32, మామిడి అల్లం 64, జామకాయలు 70.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	640
విజయనగరం	644
శ్రీకాకుళం	644

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	118
లైవ్ ధర	138
విత్ స్కిన్	246
స్కిన్‌లెస్	256

షిర్డీలో సేవలకు తరలిన భక్తులు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : షిర్డీలోని షిర్డీ సాయి సంస్థాన్ ఆహ్వానం మేరకు నగరంలోని ఎంవీపీ కాలనీకి చెందిన సాయి భక్తులు షిర్డీ ఆలయానికి వెళ్లి వారం రోజుల పాటు సేవలు అందించనున్నారు. ఎంవీపీ కాలనీలోని ఆరో సెక్టరులోని శ్రీ సద్గురు షిర్డి సాయి మందిరం వద్ద భక్త బృందం సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు. ఆధ్యాత్మిక గురువు సత్యకుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 16వ తేదీ వరకూ షిర్డీలోని సాయి సేవకు 55 మంది భక్తులు 2 బృందాలుగా వెళ్లనున్నారు.

'కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి'

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు డి. ఆదినారాయణ అన్నారు. యూనియన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాలని, తొలగించిన కాం ట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలన్నారు.

జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలు ప్రారంభం



స్కేటింగ్‌లో పాల్గొన్న చిన్నారులు

విశాఖపట్నం స్పోర్ట్స్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ సంఘం నిర్వహిస్తున్న 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. సంఘం అధ్యక్షుడు జె.సుధాకరరెడ్డి మాట్లాడుతూ టోర్నీకి సంబంధించి వుడా పార్కు రింక్‌లలో స్పీడ్, రోలర్ హాకీ, ఇన్‌లైన్ హాకీ, స్కేట్ బోర్డు, ఫ్రీ స్టైల్, ఇన్‌లైన్ ఫ్రీ స్టైల్, స్కూటర్ ఈవెంట్లు జరుగుతాయని, అలాగే శివాజీ పార్కు రింక్‌లో ఆర్టిస్టిక్స్, బోయపాలెంలో స్పీడ్ రోడ్డు రేస్, కైలాసగిరిలో డౌన్ హిల్స్ ఈవెంట్లలో పోటీలు ఉంటాయని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 34 రాష్ట్రాల నుంచి సుమారు నాలుగు వేల మంది స్కేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. వీరిలో అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ టోర్నీలలో పతకాలు సాధించిన స్కేటర్లు ఉన్నారన్నారు. సుమారు ఆరేళ్ల తర్వాత విశాఖలో జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలు జరుగుతున్నాయని, నిర్వహణకు అవసరమైన స్కేటింగ్ రింక్‌లను ఆధునికీరించేందుకు వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి భగీరథ్, యార్లగడ్డ రవి, శీలం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పుడమి పరిరక్షణ బాధ్యత అందరిదీ : ఏయూ వీసీ రాజశేఖర్



నేల సంరక్షణపై రూపకం ప్రదర్శిస్తున్న విద్యార్థులు

బీచ్‌రోడ్డు, డిసెంబర్ 5, (ఆంధ్రజ్యోతి) : పుడమి తల్లిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి జీపీ .రాజశేఖర్‌పేర్కొన్నారు. శుక్రవారం ఏయూ శతాబ్ది ఉత్సవాలు, పర్యావరణ శాస్త్ర విభాగం డైమండ్ జూబ్లీ సంవత్సరాన్ని పురస్కరించుకొని వరల్డ్ సాయిల్ డే సందర్భంగా బీచ్‌రోడ్డు వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల సారాన్ని పెంచుకోవడం, సంరక్షించుకోవడం ఎంతో ప్రధానమన్నారు. మానవ జీవనం, మనుగడ నేలతో ముడిపడి ఉందనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ఎంతో ప్రధానమన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు మాట్లాడుతూ నేలలను సంరక్షించుకునే అవసరం, బాధ్యత ప్రతి పౌరుడి పైనా ఉందన్నారు. నేలకు అత్యధికంగా మానవుల నుంచే ముప్పు పొంచి ఉందన్నారు. నేలను కలుషితం చేయడం వలన మనం తీసుకునే ఆహారం కలుషితం అవుతుందని, ఇది భావి తరాల ఆరోగ్యాన్ని సైతం ప్రభావితం చేస్తుందన్నారు. అనంతరం ఆర్కే బీచ్ నుంచి వైఎంసీఏ జంక్షన్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్యులు పి.సుభాషిణి దేవి, ఏజే సల్మాన్ రాజ్, టి. బైరాగిరెడ్డి, ఈయూబీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి గీతంలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

» వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

సాగర్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిలభారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) ఈనెల 8 నుంచి 12 వరకు జాతీయస్థాయిలో స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ ఫైనల్ పోటీలు నిర్వహించనుంది. దీనికి రాష్ట్రంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిథ్యమివ్వనున్నది. దేశంలోని వివిధ రాష్ట్రాలలోని 50 విద్యాలయాలు, ఐటీల్లో జరగనున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభిస్తారు. గీతంలో వివిధ రాష్ట్రాల నుంచి 25 విద్యార్థి బృందాలు, 171 మంది యువత ఫైనల్ పోటీలకు హాజరవుతున్నారని విశాఖ పర్యవేక్షకుడు, గీతం వీడీసీ కోచ్ బి.రాజ్‌కుమార్ తెలిపారు. హ్యాకథాన్‌లో 271 అంశాలపై విద్యార్థుల నుంచి నూతన పరిష్కారాలను, ఆలోచనలను ఆహ్వానించగా పోటీలలో పాల్గొనే గీతం జట్టు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్‌ఎఫ్), ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ)కి సంబంధించిన ఐదు అంశాలపై పరిష్కార మార్గాలు సూచించాల్సి ఉంటుందన్నారు.

స్టీల్‌సిటీ డిపోను కొనసాగించాలి



కలెక్టర్‌కు వినతపత్రం ఇస్తున్న ఎన్‌ఎంయూఏ నేతలు

ద్వారకాబస్‌స్టేషన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్ సిటీ డిపోను యథాతథంగా కొనసాగించాలని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్‌ఎంయూఏ) రీజనల్ నాయకులు కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్మికులు డిపో ఆవరణలో వందరోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. లీజు గడువు పూర్తవడంతో ఖాళీ చేసి స్థలం అప్పగించాలని స్టీల్ ప్లాంటు యాజమాన్యం కోరిందని, దీనివల్ల కార్మికుల్లో అభద్రతా భావం నెలకొందన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏకే శివాజీ, పీఎస్‌మూర్తి, వసంతరావు, తదితరులు ఉన్నారు.

జంతు సంరక్షణపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న రల్లా బెల్లా స్కూల్ విద్యార్థులు

బీచ్ రోడ్డు, డిసెంబర్ 5, (ఆంధ్రజ్యోతి): మూగ జీవులను కాపాడాలని రల్లా బెల్లా స్కూల్ ప్రిన్సిపాల్ శుభదర్శిని పేర్కొన్నారు. శుక్రవారం బీచ్ రోడ్డులో స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి కుక్కలను జీవీఎంసీ వారు టీకాలు వేసి కుక్కలను దూర ప్రాంతాలకు తీసుకువెళ్లి వదిలేయకుండా షెల్టర్ హోంలలో ఉంచాలన్న సుప్రీంకోర్టు నిర్ణయాన్ని జంతు ప్రేమికులు విమర్శిస్తున్నారన్నారు. వీధి కుక్కల సామూహిక సంరక్షణ కేంద్రాల ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయురాలు మీనాక్షి, పూజ, సారిక పాల్గొన్నారు.

ప్రకృతి పంటలను ప్రోత్సహించాలి

» ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం కార్యదర్శి చిరంజీవి చౌదరి



ఆర్గానిక్ మేళా సందర్శించిన ఐఏఎస్‌లు సాయిప్రసాద్, చిరంజీవి చౌదరి

మద్దిలపాలెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి ఆధారంగా పండించే పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం కార్యదర్శి చిరంజీవి చౌదరి పేర్కొన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలోని ఆర్గానిక్ మేళాను శుక్రవారం ఏపీ జలవనరుల విభాగం ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చిరంజీవి చౌదరి మాట్లాడుతూ ప్రపంచానికి ఆహారం అందించే రైతులకు చేయూత ఇవ్వాలన్నారు. ప్రకృతి పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదరిస్తున్న వినియోగదారులకు అభినందనలు తెలిపారు. సాయిప్రసాద్ మాట్లాడుతూ రసాయనాలు వినియోగించకుండా పండించిన పంటలను ప్రజలకు అందుబాటులో పెట్టడం అభినందనీయమన్నారు. ప్రకృతి పంటలు ఆరగించడం ద్వారా అనారోగ్యాలు దరిచేరవన్నారు. అనంతరం మేళాలోని స్టాల్స్‌ను వీక్షించి పంటలు గురించి రైతులకు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మేళా నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

వాసవానిపాలెంలో అన్న సమారాధన



అన్న సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 18వ వార్డు పరిధిలోని వాసవానిపాలెంలో భవానీ భక్త బృందం శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అయ్యప్పస్వాములు, గోవింద మాలధారులు, భవానీలు భారీగా పాల్గొన్న అన్నదానంలో ఎమ్మెల్యే అన్న ప్రసాదాన్ని వడ్డించారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

» ఏఐసీసీ ప్రతినిధి సునీల్ అహీరా పిలుపు

మహారాణిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కార్యకర్తలతో విస్తృత సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి సునీల్ అహీరా, పరిశీలకులు అమర్‌జహీ బేబి, మార్టిన్ లూథర్‌లు పేర్కొన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా శుక్రవారం ఓ హోటల్‌లో వారికి అభినందన సభ నిర్వహించారు. ఏపీసీసీ స్పోర్ట్సు సెల్ చైర్మన్ కమలాకర్ వారిని గౌరవ పూర్వకంగా సత్కరించారు. నాలుగు రోజులుగా అన్ని నియోజకవర్గాలలో పర్యటించి కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానుల అభిప్రాయాలు సేకరించామని సునీల్ అహీరా తెలిపారు. విశాఖలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ కనిపిస్తున్నందున ప్రతి ఒక్కరూ కార్యకర్తల సహకారంతో పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

గ్రామాల్లో పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలి : జడ్పీ సీఈవో



రేవిడిలో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఈవో నారాయణమూర్తి

పద్మనాభం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీల పాలకులు గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జడ్పీ సీఈఓ పి.నారాయణ మూర్తి చెప్పారు. శుక్రవారం ఆయన రేవిడి పంచాయతీలో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు తడి, పొడి చెత్తను వేరు చేసే విధానంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త సేకరించి, క్లాప్‌మిత్రల ద్వారా సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని సూచించారు. అలాగే మంచినీటి పథకాలను క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయించాలని పంచాయతీ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీఓ నగేశ్, తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడిగా షేక్ నూర్ బాషా షరీఫ్



షేక్ నూర్ బాషా షరీఫ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎంఎంఎన్ పరశురామ రాజు

పెదవాల్తేరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా షేక్ నూర్ బాషా షరీఫ్ నియమితులయ్యారు. శుక్రవారం బీజేపీ నగర కార్యాలయంలో ఆ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామ్‌రాజు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ నూర్ బాషా షరీఫ్ మాట్లాడుతూ బీజేపీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు డాక్టర్ వర జాకబ్, బీజేపీ జిల్లా కార్యదర్శి తిరుకొండ భారతి, బీజేపీ సీనియర్ నాయకులు ఒ.ఆల్బర్ట్, మైనారిటీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అదానీ స్మార్ట్ మీటర్లు రద్దుచేయాలి'



ధర్నా చేస్తున్న అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ సభ్యులు

సిరిపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్లకు అదానీ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేస్తూ విశాఖపట్నం అపార్ట్‌మెంట్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, గ్రేటర్ విశాఖ కాలనీ రెసిడెంట్స్ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ల అధ్యక్షుడు పి.నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత మీటర్ల స్థానంలో అదానీ స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్నారని, దీనిపై అనుమానాలున్నాయన్నారు. విద్యుత్ బిల్లులు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని, దీనిని వార్వా, నివాస్ సంఘాల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వినియోగదారులు వ్యతిరేకిస్తున్నప్పటికీ అధికారులు బలవంతంగా మీటర్లు బిగించడం దారుణమన్నారుకార్యక్రమంలో సభ్యులు జీవీ రమణ, గుర్రప్ప, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



అక్కయ్యపాలెం ఎన్‌జీజీవోస్ పాఠశాలలో ప్రసంగిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, చిత్రంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, డీఈవో ప్రేమ్‌కుమార్

» పాఠశాలల్లో సందడిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు » ప్రముఖుల హాజరు

అక్కయ్యపాలెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఉజ్వల భవిష్యత్ అని, తరగని ఆస్తి విద్య మాత్రమేనని ప్రముఖులు ఉద్ఘాటించారు. శుక్రవారం పలు ప్రాంతాల్లోని పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు ఉత్సాహంగా నిర్వహించారు. గ్రేటర్ విశాఖ 26వ వార్డు ఎన్‌జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశాన్ని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్, కార్పొరేటర్ ముక్కా శ్రావణిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు చదువే తిండి పెడుతుందని, సంస్కారం, పట్టుదల నేర్పుతుందన్న విషయం గ్రహించి బాగా చదువుకోవాలని హితవు పలికారు. విద్యార్థుల ప్రగతి నివేదికలు పరిశీలించి తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ పిల్లలను శ్రద్ధగా చదివించాలని, చదువే వారికి భవిష్యత్తు ఇస్తుందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ తన ప్రసంగంలో తల్లిదండ్రులకు సూచనలు చేస్తూ - తరచూ ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవాలన్నారు. కార్పొరేటర్ ముక్కా శ్రావణి మాట్లాడుతూ విద్యార్థులను తప్పనిసరిగా రోజూ పాఠశాలకు పంపాలని సూచించారు. తొలుత ఎన్‌సీసీ ఆఫీసర్ విశ్వనాథం ఆధ్వర్యంలో కేడెట్లు కవాతు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారి, టీడీపీ నేత ముక్కా కిషోర్‌కుమార్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైల్వే న్యూకాలనీలో...

గ్రేటర్ 42వ వార్డు రైల్వే న్యూకాలనీలోని కెఎన్ఎం పాఠశాలలో జరిగిన సమావేశానికి తల్లిదండ్రులు, అతిథులు హాజరయ్యారు. కార్పొరేటర్ లీలావతి, టీడీపీ, బీజేపీ వార్డు అధ్యక్షులు వెంకట రమణరావు, గురుగోవింద్ సింగ్, ముక్కి రామకృష్ణ, హెచ్ఎం శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

డాబాగార్డెన్స్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఉజ్వల భవిష్యత్ అని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే సీహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. 31వ వార్డులోని విశాఖ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిల్లల భవిష్యత్ బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను, వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్నేహపూర్వక వాతావరణానికి అవకాశం

జ్ఞానాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ప్రతిభావంతులుగా చేసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు దోహదపడతాయని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. మహాత్మాగాంధీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభిరుచి, ఆలోచనలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య స్నేహపూర్వక వాతావరణం కల్పించడానికి ఈ సమావేశాలు ఉపయుక్తమవుతాయన్నారు. ఇటీవల మాక్ అసెంబ్లీకి ఎంపికై ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి బహుమతి అందుకున్న విద్యార్థి రాకేష్‌పాత్రోను ఎమ్మెల్యే సత్కరించారు. ఆర్‌వీవీఎస్ నాగభూషణం, ఉపాధ్యాయులు, గోపీకృ`తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి రాకేష్‌పాత్రోను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనువాస్

తరగని ఆస్తి చదువే : ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



విద్యార్థినులకు ప్రోత్సహకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే. పి.విష్ణుకుమార్‌రాజు

మురళీనగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జీవితంలో ఎప్పటికీ నిలిచిపోయే ఆస్తి చదువే తప్ప మరేమీ కాదని విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యుడు పెన్మెత్స విష్ణుకుమార్ రాజు అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్, టీచర్ మీటింగ్స్‌లో ఆయన బాలలతో ముచ్చటించారు. అందరూ చదువుపైనే ధ్యాస ఉంచాలని హితవు పలికారు. బర్మాక్యాంప్ జీవీఎంసీ పాఠశాల, మాధవధార హైస్కూలులో జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఉపాధ్యాయుల మార్గదర్శకాల్ని విద్యార్థులు తప్పక అనుసరించాలని, తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవంగా మెలగాలన్నారు. చెడు అలవాట్లకు బానిసలై కాలాన్ని వృధా చేసుకోవద్దని నొక్కిచెప్పారు. మంచి చెడులను గుర్తించి సరైన బాటలో నడవాలని పేర్కొన్నారు. నేటి సమాజంలో ఆడ, మగ పిల్లలకు సమాన అవకాశాలు ఉన్నాయని, వాటిని సక్రమంగా అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వ బడులు ఏ కార్పొరేట్ పాఠశాలకు తీసుపోని విధంగా తీర్చిదిద్దిన ప్రభుత్వ శ్రద్ధను గుర్తించి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. బర్మాక్యాంప్ స్కూలు హెచ్ఎం సాయిలక్ష్మి, మాధవధార ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బి.హేమలత ఆధ్వర్యంలో సమావేశాలు జరిగాయి. స్థానిక కూటమి పార్టీల నాయకులు కూడా పాల్గొన్నారు.

పాఠశాలల్లో పండగ వాతావరణం



కప్పరాడ పాఠశాలలో మాట్లాడుతున్న జనసేన నాయకురాలు ఉషాకిరణ్

కంచరపాలెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కప్పరాడ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం పండగ వాతావరణాన్ని తలపించింది. జనసేన సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హెచ్ఎం ఆర్.శ్రీనివాసరావు పాఠశాల, విద్యార్థుల పురోగతిని వివరించారు. విద్యార్థుల ప్రదర్శనలను అతిథులు తిలకించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టి.శ్రీనివాసరావు, సంకు వేంకటేశ్వరరావు, వింజుమూరి భాస్కర్, కార్తీక్, సీతారాం, సురేంద్ర పాల్గొన్నారు. జీవీఎంసీ రాంజీ ఎస్టేట్, ధర్మానగర్, తిక్కవానిపాలెం పాఠశాలల్లో సమావేశాలు ఘనంగా నిర్వహించారు.

ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

సీతంపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల చదువులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, బీజేపీ నాయకురాలు శ్యామల దీపిక పేర్కొన్నారు. మధురానగర్ జీవీఎంసీ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు వారు పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయిని లక్ష్మీనరస, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జ్యోతి, పురుషోత్తం, మానవ హక్కులు, బాలల సంరక్షణ అధికారిణి మమత, విద్యా కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సీతమ్మధార పీఅండ్‌టీ కాలనీలోని ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల చదువుల తీరు, వారి ప్రగతిని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. బాల్య వివాహాలు నిరోధిస్తామని విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.రాము, బీజేపీ నాయకురాలు శ్యామల దీపిక పాల్గొన్నారు.

సందడిగా పీటీఎం

... 5వ పేజీ తరువాయి

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులతో ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నడుపూరు ఉన్నత పాఠశాలలో, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందపురం కేజీబీవీ, భీమిలి జూనియర్ కళాశాల, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు శ్రీహరిపురం, ఆర్ఆర్‌పేటలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పెందుర్తి ఉన్నత పాఠశాల, దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణశ్రీనివాస్ ప్రకాశరావుపేట, డాబాగార్డెన్స్‌లోని జీవీఎంసీ పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్, టీచర్ సమావేశాలకు హాజరయ్యారు. జిల్లాలో మెగా పేరెంట్, టీచర్ సమావేశాలను డీఈవో ఎన్.ప్రేమ్‌కుమార్, సమగ్రశిక్షా ఏపీసీ చంద్రశేఖరరావు పర్యవేక్షించారు.

గుడి... వెనుకబడి

... 5వ పేజీ తరువాయి

కాణిపాకం, అన్నవరం, విజయవాడ కనకదుర్గ గుడి మొదటి విభాగంలో ఉన్నాయి. ఈ ఏడు ఆలయాలకు భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాల ప్రకారం ర్యాంకింగ్ ఇవ్వగా సింహాచలం ఐదో స్థానంలో నిలిచింది. ప్రసాదం తాజాగా, రుచిగా లేదని తెలియడంతో ఆరు ర్యాంక్ వచ్చింది. తాగునీరు, మౌలిక వసతులు, పారిశుధ్యం విషయంలో 5వ ర్యాంకు, దర్శనాల్లో 4వ ర్యాంకు వచ్చింది. దీంతో సింహాచలంలో ప్రసాదం నాణ్యత పెంచాలని, వసతులు మెరుగుపరచాలని సీఎస్ విజయానంద్ సూచించారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో

డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారి కలిగిన ఆలయాల విభాగంలో కనకమహాలక్ష్మి ఆలయం ఉంది. రాష్ట్రంలో 14 ఆలయాలను ఈ విభాగంలో చేర్చి అభిప్రాయాలు తీసుకున్నారు. ఓవరాల్‌గా చూసుకుంటే కనకమహాలక్ష్మి ఆలయం 7వ స్థానంలో నిలిచింది. భక్తులకు దర్శనాలు కల్పించడంలోను అదే 7వ ర్యాంక్ వచ్చింది. తాగునీరు, వసతుల విషయంలో 6వ ర్యాంకు, ప్రసాదం రుచి, నాణ్యతలో 6, పారిశుధ్యం విషయంలో 5వ ర్యాంకు వచ్చాయి. ఈ ఆలయంలో సమన్వయలోపం ఉందని అధికారులు గుర్తించారు. తాజాగా గురువారం జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కూడా ఇతర విభాగాల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని ఈఓ శోభారాణికి సూచించారు. కలెక్టర్ కూడా రెండుసార్లు ఆలయాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. మరింత ఫోకస్ పెడతామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ గురువారం జరిగిన సమీక్షలో సీఎస్ విజయానంద్‌కు చెప్పారు.

20 లక్షల ఉద్యోగాలు

... 5వ పేజీ తరువాయి

సూచనల మేరకు 21,880 చ.కి.మీ. విస్తీర్ణంలో వీఈఆర్ ప్రాజెక్టును ప్రతిపాదించారన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాల అభివృద్ధి ధ్యేయంగా ఇది ఏర్పాటైందన్నారు. దీనిని 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మార్చాలనేది సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన లక్ష్యంగా పేర్కొన్నారు. దీనిని సాధించడానికి పోర్టుల ద్వారా వ్యాపార అవకాశాలు విస్తృతం చేయడం, ఐటీ హబ్‌లు, ఇన్నోవేషన్ కేంద్రాల అభివృద్ధి, వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను బలోపేతం చేయడం, పర్యాటక రంగాన్ని విస్తృతంగా ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను పెంపొందించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రైల్వే, రోడ్లు, పోర్టులను అభివృద్ధి చేయడం వంటివి ప్రణాళికలో పొందుపరిచామన్నారు. విశాఖపట్నం ప్రస్తుతం ప్రధానంగా పోర్టులు, భారీ పరిశ్రమలు, ప్రత్యేక ఆర్థిక మండళ్లు, సముద్ర ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా బలోపేతంగా ఉందన్నారు. మిగిలిన రంగాలను కూడా సీఎం చంద్రబాబు ఆదేశం మేరకు ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ ప్రతినిధి ఎస్.కిశోర్, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కమిషనర్ రమేశ్, కార్యదర్శి మురళీకృష్ణ, సీయూపీ శిల్ప, ఈఈలు భవానీశంకర్, మధుసూదనరావు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లీ మహా దోపిడీ!?

... 5వ పేజీ తరువాయి

ఉంచేందుకు వంద లీటర్లు, రెండు వందల లీటర్లు సామర్థ్యం కలిగిన ప్లాస్టిక్ డ్రమ్ములను కొనుగోలు చేశామని, వాటికి బిల్లు చెల్లించాలని గత స్టాండింగ్ కమిటీ సమావేశంలో పొందుపరిచారు. వంద లీటర్ల డ్రమ్ము రూ.1,200కు, 200 లీటర్ల డ్రమ్ము రూ.రెండు వేలకు కొన్నట్టు చూపించారు. వందల సంఖ్యలో డ్రమ్ములు కొన్నట్టు చూపించి సుమారు రూ.25 లక్షలు డ్రా చేసేశారు. వాస్తవంగా 200 లీటర్ల డ్రమ్ము మార్కెట్‌లో రూ.వెయ్యికే లభిస్తుంది. అదే హోల్‌సేల్‌గా వందల డ్రమ్ములను ఒకేసారి కొంటే రూ.650కే దొరుకుతాయి. అయినా, స్టాండింగ్ కమిటీ సభ్యులు మాత్రం ఆయా అంశాలకు ఆమోదం తెలపడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా యోగాంధ్ర సందర్భంగా బీచ్‌రోడ్డు, ఏయూ మైదానం వంటి చోట్ల ఏర్పాటుచేసిన బయో టాయ్‌లెట్లకు రూ.16 వేలు చొప్పున సుమారు రూ.1.6 కోట్లు కాంట్రాక్టర్‌కు చెల్లించే అంశాన్ని శనివారం జరిగే స్టాండింగ్ కమిటీ అజెండాలో చేర్చారు. ఇదే బయో టాయిలెట్లను గిరి ప్రదక్షిణకు ఏర్పాటుచేశారంటూ గత స్టాండింగ్ కమిటీ సమావేశం అజెండాలో పెట్టి, ఒక్కోదానికి రూ.5,900 చొప్పున అద్దె చెల్లించేందుకు ఆమోదం తెలిపారు. ఇప్పుడు ఏకంగా మూడు రెట్లు అద్దె పెంచుతూ అధికారులు ప్రతిపాదనలు తయారుచేశారు. ఆయా పనులన్నీ టెండర్ పద్ధతిలో కాకుండా నామినేషన్‌పై అస్మదీయులకు అధికారులకు కట్టబెట్టారనే ప్రచారం జరుగుతోంది. పనుల విలువను భారీగా పెంచి బిల్లు పెట్టినా అభ్యంతరం చెప్పకుండా స్టాండింగ్ కమిటీకి ప్రతిపాదించడానికి కారణం అధికారులకు వాటాలు అందడమేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటువంటి వ్యవహారాలపై కమిషనర్ కేతన్‌గార్గ్ సీరియస్‌గా దృష్టిసారించకపోతే ప్రజాధనం దుర్వినియోగం అవుతూనే ఉంటుంది.

15 విమానాలు రద్దు

గోపాలపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ విమానాశ్రయం నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు వెళ్లాల్సిన 14 ఇండిగో విమా న సర్వీస్‌లతో పాటు ఒక అంతర్జాతీయ విమాన సర్వీస్‌ను సాంకేతిక కారణాలతో శుక్రవారం రద్దు చేశారు. వీటిలో విశాఖ-హైదరాబాద్, విశాఖ-బెంగళూరు, విశాఖ-చెన్నై, విశాఖ-కోల్‌కత్తా, విశాఖ-ఢిల్లీ, విశాఖ-ముంబై, విశాఖ-తిరుపతి, విశాఖ-అబుదాబి సర్వీసులు ఉన్నాయని విమానాశ్రయ అధికారులు తెలిపారు.

సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు : పది మంది అరెస్టు

ఎండాడ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కస్టమర్లను మోసం చేసి, వారి ఆధార్ నంబర్లతో సిమ్‌కార్డులు తీసుకుని, సైబర్ నేరగాళ్లకు అందిస్తున్న పది మందిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన పాయింట్ ఆఫ్ సేల్ (పీవోఎస్) ఏజెంట్లు తమ వద్దకు సిమ్ కార్డుల కోసం వచ్చిన వారి నుంచి ఐరిస్, ఆధార్ కార్డుల నకళ్లు తీసుకుంటారు. ఐరిస్ సరిగా పడలేదంటూ మరోసారి తీసుకుని, వారు వెళ్లిపోయిన తరువాత మరో సిమ్‌ను యాక్టివేట్ చేసేవారు. వాటిని సైబర్ నేరగాళ్లకు అందిస్తున్న విషయం పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. ఈ నేపథ్యంలో నిడదవోలుకు చెందిన ఇద్దరు వొడాఫోన్ డిస్ట్రిబ్యూటర్లతో పాటు కృష్ణా జిల్లా పెడన ప్రాంతానికి చెందిన ఎయిర్‌టెల్ డిస్ట్రిబ్యూటర్, నలుగురు ఏజెంట్లు, గుంటూరు జిల్లా చెరుకుపల్లిలో నకిలీ జియో సిమ్ కార్డులను యాక్టివేట్ చేస్తున్న మరో ముగ్గురిని అరెస్టు చేసి, శుక్రవారం కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించారు.

ముడసర్లోవలో కాపుల వన సమారాధన రేపు

డాబాగార్డెన్స్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వన సమారాధన కార్యక్రమాన్ని ఈ నెల 7న ముడసర్లోవలో నిర్వహిస్తున్నట్టు కాపు యువసేన నాయకులు తెలిపారు. శుక్రవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో యువసేన అధ్యక్షుడు శానాపతి వెంకటేష్ మాట్లాడుతూ కాపుల హక్కుల సాధనకు యువసేన కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టుల సంఘం నాయకుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కాపుల ఐక్యతే సమాజశక్తి అన్నారు. ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ ప్రజాగీతం ఆలపించి ఐక్యతను చాటారు. సమావేశంలో శానపతి భవానీశంకర్, వైద నారాయణరావు, అన్నం తిరుపతిరావు, ఫణీంద్రనాయుడు, గంగాధర్, మదుపాడ రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

వన్డే వార్

... 5వ పేజీ తరువాయి

సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయని క్రికెట్‌వర్గాలు అభిప్రాయపడుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది.

ఇరుజట్ల సాధన

ఇరుజట్లు శుక్రవారం ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో సాధన చేశాయి. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాధన చేయగా, భారత్ ఆటగాళ్లు సాయంత్రం నెట్ ప్రాక్టీస్ చేశారు. మ్యాచ్ శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం కానుంది.

సృజనాత్మకత కోసమే విద్యార్థులకు పోటీలు



ప్రశంసాపత్రాలతో పోటీల్లో గెలుపొందిన కళాశాలల విద్యార్థులు, అతిథులు

జ్ఞానాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు పోటీలు దోహదపడతాయని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ అన్నారు. అంతర్ కళాశాలల ప్రతిభా పోటీల ముగింపు సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ చిత్రలేఖనం, వక్తృత్వం, గీతాలాపన, వ్యాసరచన తదితర పోటీల్లో వివిధ కళాశాలల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారన్నారు. ఇందులో గెలుపోటములకు తావులేదని, విద్యార్థుల అభిరుచులను ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కళాశాల పీఆర్‌ఓ డాక్టర్ పి.కె.జయలక్ష్మి, ద్వితీయ భాషా విభాగాధ్యక్షురాలు డాక్టర్ జె.నిర్మల, దీప్తి, సంస్కృత అధ్యాపకులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'హోల్ సేల్ మార్కెట్‌లో సమస్యలు పరిష్కరించాలి'



సమావేశంలో పాల్గొన్న వ్యాపారుల సంఘం ప్రతినిధులు

జ్ఞానాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక వెజిటబుల్ మార్కెట్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించి, అన్నిచోట్ల ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని జ్ఞానాపురం హోల్‌సేల్ వెజిటబుల్ మార్కెట్ వ్యాపారుల సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు కొణతాల వీర్రాజు, కార్యదర్శి విల్లూరి పరమేశ్వరరావు, కోశాధికారి పాలెం సత్యనారాయణలు మాట్లాడారు. ప్రభుత్వాదేశాల మేరకు స్థానిక మార్కెట్‌లో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేస్తున్నా, నగరంలో అన్నిచోట్ల అమలు కావడం లేదని అన్నారు. ఆనందపురం, గాజువాక, విజయనగరంలలో ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారన్నారు. మార్కెట్‌లో ప్రహరీ గోడ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, మౌలిక సదుపాయాల కల్పనకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదని తెలిపారు. మౌలిక వసతులు లేక రైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే లారీలు, వ్యాన్‌లకు పార్కింగ్ స్థలం కేటాయించాలని కోరారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి: సునీల్ అహీరా



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహారాణిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలతో విస్తృత సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి సునీల్ అహీరా, పరిశీలకులు అమర్‌జహీ బేబి, మార్టిన్ లూథర్‌లు పేర్కొన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా శుక్రవారం ఓ హోటల్‌లో వారికి అభినందన సభ నిర్వహించారు. ఏపీసీసీ స్పోర్ట్సు సెల్ చైర్మన్ కమలాకర్ వారిని గౌరవ పూర్వకంగా సత్కరించారు. నాలుగు రోజులుగా అన్ని నియోజకవర్గాలలో పర్యటించి కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానుల అభిప్రాయాలు సేకరించామని సునీల్ అహీరా తెలిపారు. విశాఖలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ కనిపిస్తున్నందున ప్రతి ఒక్కరూ కార్యకర్తల సహకారంతో పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

రోలర్ స్కేటింగ్ పోటీలు ప్రారంభం



స్కేటింగ్‌లో పాల్గొన్న చిన్నారులు

విశాఖపట్నం స్పోర్ట్స్ డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ సంఘం నిర్వహిస్తున్న 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. సంఘం అధ్యక్షుడు జె.సుధాకరరెడ్డి మాట్లాడుతూ టోర్నీకి సంబంధించి వుడా పార్కు రింక్‌లలో స్పీడ్, రోలర్ హాకీ, ఇన్‌లైన్ హాకీ, స్కేట్ బోర్డు, ఫ్రీ స్టైల్, ఇన్‌లైన్ ఫ్రీ స్టైల్, స్కూటర్ ఈవెంట్లు జరుగుతాయని, అలాగే శివాజీ పార్కు రింక్‌లో ఆర్టిస్టిక్స్, బోయపాలెంలో స్పీడ్ రోడ్డు రేస్, కైలాసగిరిలో డౌన్ హిల్స్ ఈవెంట్లలో పోటీలు ఉంటాయని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 34 రాష్ట్రాల నుంచి సుమారు నాలుగు వేల మంది స్కేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. వీరిలో అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ టోర్నీలలో పతకాలు సాధించిన స్కేటర్లు ఉన్నారన్నారు. సుమారు ఆరేళ్ల తర్వాత విశాఖలో జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలు జరుగుతున్నాయని, నిర్వహణకు అవసరమైన స్కేటింగ్ రింక్‌లను ఆధునికీరించేందుకు వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి భగీరథ్, యార్లగడ్డ రవి, శీలం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కేవీ-2లో ఘనంగా కీడోత్సవాలు



క్రీడోత్సవాల్లో భాగంగా విన్యాసాలు వేస్తున్న విద్యార్థులు

మల్కాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కేంద్రీయ విద్యాలయం-2 కమిటీ చైర్మన్ ఐఎన్ఎస్ శాతవాహన కమొడోర్ ఎం.గుణ శీలన్ అన్నారు. 104 ఏరియా విజయనగర్ కాలనీలోని కేంద్రీయ విద్యాలయం-2లో శుక్రవారం నిర్వహించిన 40వ వార్షిక క్రీడోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడలతో దేహదారుఢ్యం, క్రమశిక్షణ కలిగి, మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అనంతరం క్రీడా పోటీలను వీక్షించిన ఆయన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీ-2 ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసులు, కేవీ-1 ప్రిన్సిపాల్ కిషోర్‌బాబు, ఉపాధ్యాయులు బాలాజీ, శివకుమార్, విజయకుమార్, జ్యోతిప్రకాష్, గోవిందరావు, సూర్య, పాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠ్యాంశంగా సీపీఆర్ శిక్షణ

ఐఎస్‌సీసీఎం ప్రతినిధి డాక్టర్ మోహన్



మాట్లాడుతున్న ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ డాక్టర్ మోహన్ మహరాజ్

మహారాణిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా విద్యార్థుల పాఠ్యాంశాలలో సీపీఆర్ శిక్షణను తప్పనిసరి అంశంగా చేయటమే ఐఎస్‌సీసీఎం లక్ష్యంగా పెట్టుకుందని ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ డాక్టర్ మోహన్ మహరాజ్ స్పష్టంచేశారు. హోటల్ నొవాటెల్‌లో ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్-2025 వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మోహన్ మహరాజ్ మాట్లాడుతూ 'సురక్ష..సమన్వయం..ప్రమాణాలు' అనే థీమ్‌తో సమావేశం నిర్వహించామన్నారు. క్రిటికల్ కేర్‌పై సాధించిన పురోగతిని తెలిపేందుకు ఇది ముఖ్య వేదికగా నిలుస్తుందన్నారు. గేటెడ్ కమ్యూనిటీలకు కూడా కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి ప్రాథమిక ప్రాణరక్షణ నైపుణ్యాలు అవసరమనే సందేశాన్ని బలపరుస్తూ సీఐఎస్ఎఫ్ సహకారంతో విమానాశ్రయాలలోనూ ఇదే తరహా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. దీనికి విశేష మద్దతు లభిస్తోందని, రోటరీ, లయన్స్ క్లబ్‌లు, ఇతర స్వచ్ఛంద సంస్థలతో కలసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని మోహన్ మహరాజ్ తెలిపారు. డాక్టర్ శ్రీనివాస సామవేదం, డాక్టర్ సచిన్ గుప్తా, డాక్టర్ జె.గణశ్యామ్, డాక్టర్ పాషా పాల్గొన్నారు.

భిలాయి వాసి అదృశ్యంపై కేసు

కంచరపాలెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): భిలాయి నుంచి నగరానికి టమోటా లోడ్ లారీతో వచ్చిన వ్యక్తి అదృశ్యం కావడంతో కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భిలాయి క్యాంపు 2లోని మదర్ థెరిసా నగరానికి చెందిన ప్రదీప్ కుమార్ పటేల్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 26న నగరానికి టమోటా లోడ్‌తో పికప్ యజమాని సంజయ్‌కుమార్‌తో కలిసి జ్ఞానాపురం హోల్‌సేల్ మార్కెట్‌కు వచ్చాడు. 28న ఉదయం 8 గంటల సమయంలో లారీని అన్‌లోడ్ చేశారు. అదే సమయంలో ప్రదీప్ కుమార్ సెల్‌ఫోన్‌కు వేరే వ్యక్తి నుంచి కాల్ రావడంతో ఇద్దరి మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. దీంతో ప్రదీప్ కుమార్ సెల్‌ఫోన్‌ను లారీలోనే వదిలేసి అదృశ్యమయ్యాడు. అతని కోసం భిలాయిలో వాకబు చేయగా అక్కడకు చేరలేదని తేలడంతో సంజయ్‌కుమార్ కంచరపాలెం పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు.

స్టీల్ ప్లాంటులో మళ్లీ పూల్ ఐరన్?

... 5వ పేజీ తరువాయి

దానిని 'పూల్ ఐరన్' అంటారు. దీనిని తుక్కు కింద వ్యాపారులకు విక్రయిస్తారు. ఇలాంటి అమ్మకాల్లో వ్యాపారుల నుంచి యాజమాన్య ప్రతినిధులకు భారీ కమీషన్లు వస్తాయనే ప్రచారం ఉంది. అందుకని కొన్ని సందర్భాల్లో పూల్ ఐరన్‌ను తెర వెనుక నుంచి ప్రోత్సహిస్తారు. అయితే ఉక్కు మంత్రిత్వ శాఖ స్టీల్‌ప్లాంటులో పూల్ ఐరన్ ఉత్పత్తి చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. దాంతో గత నాలుగేళ్లుగా ఆ ప్రస్తావన లేదు. గత మూడు రోజుల నుంచి ప్లాంటులో తిరిగి పూల్ ఐరన్ తయారుచేస్తున్నారు. సీఐటీయూ ప్రతినిధి సీహెచ్ నరసింగరావు సమాచారం ప్రకారం...ఈ నెల రెండో తేదీన 300 టన్నులు, 3వ తేదీన 1,200 టన్నులు, 4వ తేదీన 600 టన్నులు పూల్ ఐరన్ ఉత్పత్తి చేశారు. మొత్తం 2 వేల టన్నులు. దీనిని స్టీల్‌గా మారిస్తే టన్నుకు రూ.50 వేల ధర వస్తుంది. అదే పూల్ ఐరన్ అయితే అందులో సగం కూడా రాదు. ఇన్నాళ్లూ లేనిది ఇప్పుడు పూల్ ఐరన్ ఎందుకు తయారుచేస్తున్నారో విచారణ చేసి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యల వల్లే ప్లాంటుకు నష్టాలు వస్తున్నాయని, ఇది యాజమాన్యం నిర్ణయమని, పూర్తిస్థాయి ఉత్పత్తికి ముడి పదార్థాలు అందుబాటులో లేని సమయంలో ఇలాంటి పూల్ ఐరన్ తయారు చేయడం నష్టదాయకమని, దీనిపై ఉక్కు మంత్రిత్వ శాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని నరసింగరావు కోరుతున్నారు.

19 వేల టన్నుల లక్ష్యం వల్లనే...

బ్లాస్ట్ ఫర్నేస్‌ల ద్వారా రోజుకు 19 వేల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేయాలని యాజమాన్యం లక్ష్యం నిర్దేశించింది. ఆ మేరకు వాటి వద్ద కింద మీద పడి ఉత్పత్తి సాధిస్తున్నారు. దానిని ఎస్ఎంఎస్‌లో ప్రాసెస్ చేస్తేనే ఆ మేరకు స్టీల్ ఉత్పత్తి జరుగుతుంది. అయితే ఎస్ఎంఎస్ విభాగంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నాయి. అవి రోజుకు 19 వేల టన్నుల హాట్ మెటల్‌ను ప్రాసెస్ చేయలేకపోతున్నాయి. దాంతో బ్లాస్ట్ ఫర్నేస్‌ల నుంచి వచ్చే హాట్‌మెటల్‌ను 'పూల్ ఐరన్'గా మారుస్తున్నారు. లక్ష్యానికి తగినట్టు ఎస్ఎంఎస్‌ను సిద్ధం చేయకుండా బీఎఫ్‌లో 19 వేల టన్నులు తీయడం వల్ల ఈ నష్టం వస్తోందని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. యాజమాన్యం రోజుకు 19 వేల టన్నులు ఉత్పత్తి తీస్తామని ఉక్కు మంత్రిత్వ శాఖకు హామీ ఇచ్చిందని, అలా చేస్తేనే నాలుగో క్వార్టర్‌కు నిధులు వస్తాయని, అందుకే ఇక్కడ పూల్ ఐరన్ ద్వారా నష్టాలు వస్తున్నా..బయటకు చెప్పడం లేదని అంటున్నారు. ఆర్థిక సాయం కోసం, ఇచ్చిన మాట కోసం నష్టాలు వచ్చే పరిస్థితిని యాజమాన్యమే కల్పిస్తోందని, దీనిపై ఉన్నత స్థాయి విచారణ చేయాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోంది.

ఉపాధ్యాయుల చేతిలోనే విద్యార్థుల భవిష్యత్తు

» టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు » విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే » పలు విద్యా సంస్థల్లో అట్టహాసంగా పేరెంట్ - టీచర్స్ మీట్

అగనంపూడి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందనివిద్యార్థులంతా సద్వినియోగం చేసుకొని ప్రయోజకులుగా ఎదగాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్ - టీచర్స్ మీట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలో మౌలిక సదుపాయాలకల్పనతో పాటు విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పిస్తుందన్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు. కళాశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, కూటమి నేతలు కర్రి దోశేంద్ర, కరణం జగదీశ్, మేడిశెట్టి విజయ్, తదితరులుపాల్గొన్నారు. అలాగే స్థానికంగా గల అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ కార్యక్రమంలో భాగంగా సమావేశాలను నిర్వహించారు.

ఉక్కుటౌన్‌షిప్‌లో..

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా బోధన చేస్తున్నట్టు ఇస్లాంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.వివేకానందరావు పేర్కొన్నారు. కళాశాలలో శుక్రవారం నిర్వహించిన పేరెంట్ - టీచర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు, అందించే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో పాల్గొన్న స్థానిక నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల అచ్చిల్‌నాయుడు, మంత్రి రవి, సరస్వతి దావుద్ పాల్గొన్నారు.



అగనంపూడి : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

గాజువాకలో..

గాజువాక, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని 72వ వార్డు టీడీపీ అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు అన్నారు. జీవీఎంసీ 72వ వార్డు చినగంట్యాడ ఎంపీపీ స్కూల్‌లో శుక్రవారం జరిగిన మెగాపీటీఎంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు తగిన రీతిలో శిక్షణ ఇవ్వాలని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం టి.సిరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెంలో..

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నేటి విద్యార్థులను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపా ధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కృషిచేయాలని 69 వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. గ్రేటర్ విశాఖ 69వ వార్డు పరిధిలోని నాతయ్యపాలెం, తుంగ్లాం, హరిజన జగ్గయ్యపాలెం ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు రాష్ట్రంలో నిరక్షరాస్య నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ అభివృద్ధి కమిటీ నాయకులు గవర వెంకటరమణ, గోపిశెట్టి రామకృష్ణ, పల్లెల శ్రీనివాసరావు, ఎస్.వరహాలరాజు, శ్రీదేవి పాల్గొన్నారు.

కూర్మన్నపాలెంలో..

కూర్మన్నపాలెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 87వ వార్డులోని కణితి ఉన్నత పాఠశాలలో పీటీఎం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ బొండా జగన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు-తల్లిదండ్రులు శ్రద్ధ చూపితేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం నర్సింగరావు, పీడీ నారాయణరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, టీడీపీ నేతలు రాజన్‌రాజు, ఆనంద్ కుమార్, కల్యాణ చక్రవర్తి, జాన్ రమేష్, దానయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే 86 వార్డులో పలు పాఠశాలల్లో శుక్రవారం మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో టీడీపీ స్థానిక నాయకులు వేగుంట శ్రీనివాస్, రమేష్, జగదీష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. అలాగే 86వ వార్డులోని దువ్వాడ స్కూలులో మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి ముత్యాలు నాయుడు పాల్గొని పిల్లలను సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచాలని, ప్రతి వారం ఉపాధ్యాయులను కలసి పిల్లల చదువు తీరుతెన్నులపై ఆరా తీస్తుండాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఉరుకూటి శ్రీనివాస్, రాము, ఎర్నిబాబు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. జీవీఎంసీ 71 వార్డులోని శ్రీనగర్ పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ రాష్ట్ర పరిశీలకులు పప్పు రాజారావు మాట్లాడుతూ విద్యార్థులు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలంటే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ స్థానిక నాయకులు చట్టి గోపి, కేవీఎస్ శంకరరావు పాల్గొన్నారు.



కూర్మన్నపాలెం : 88 వార్డు దువ్వాడ స్కూలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముత్యాలనాయుడు



ఉక్కుటౌన్‌షిప్ : మాట్లాడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వివేకానందరావు

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యేకు వినతి

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం కాలనీల ప్రజలు జాతీయ రహదారి దాటడంలో ఎదుర్కొంటున్న ప్రమాదాలను నివారించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శీరం రాజేశ్ విన్నవించారు. శుక్రవారం ఎమ్మెల్యే పల్లాను కలిసిన రాజేశ్ అక్కిరెడ్డిపాలెం, నాతయ్యపాలెం కాలనీల మధ్య జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను వివరించి వినతిపత్రం సమర్పించారు. ఈ రెండు కాలనీల ప్రజలు జాతీయ రహదారి దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించి ఆదుకోవాలని కోరారు. ఈ సమస్యను పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చినట్టు రాజేశ్ తెలిపారు.

కంప్యూటర్ రూమ్ ప్రారంభం

మల్కాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి : మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ల్యాప్‌టాప్ గదిని శుక్రవారం ప్రారంభించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఈ గదిలో ప్రత్యేక బోధన చేస్తారు. ములగాడ మండలంలో ఈ పాఠశాలను ప్రత్యేకంగా గుర్తించారు. ఇక్కడ విద్యార్థుల సంఖ్య వెయ్యికి పైగానే ఉంది. ఏటా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో ఉత్తమంగా నిలవడంతో పాటు జిల్లాలో మొదటి ఐదు స్థానాల్లో ఉంటుంది. ఈనేపథ్యంలో పాఠశాలకు 30 ల్యాప్‌టాప్ హెడ్ ఫోన్స్‌ను, డిజిటల్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. వీటి బోధనకు ఒక ఉపాధ్యాయుడ్ని కూడా నియమించారు. 6, 7, 8, 9 తరగతుల్లో చదువులో వెనుకబడిన వారికి డిజిటల్ బోర్డు ద్వారా బోధన చేయనున్నట్టు ఉపాధ్యాయులు తెలిపారు.

'ఉక్కు నిర్వాసితులకు శాశ్వత పరిష్కారం చూపాలి'

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఉక్కు నిర్వాసిత నిరుద్యోగులకు శాశ్వత పరిష్కారం చూపాలని ఉక్కు నిర్వాసిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఉక్కు నిర్వాసిత నిరుద్యోగులు శుక్రవారం టౌన్‌షిప్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంటు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు ఉపాధి కల్పించలేదన్నారు. ఇటీవల నిర్వాసిత కాం ట్రాక్టు కార్మికులను కూడా యాజమాన్యం తొలగించిందని ఆరోపించారు. నిర్వాసితుల సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు కల్పించుకొని న్యాయం చేయాలన్నారు. నిర్వాసితులకు వన్‌టైం సెటిల్‌మెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

కనీస పెన్షన్ రూ.9 వేలుగా నిర్ణయించాలి

పెదగంట్యాడ, డిసెంబరు (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి కనీస పెన్షన్ రూ. 9 వేలుగా నిర్ణయించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు రామారావు డిమాండ్ చేశారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ శుక్రవారం పెదగంట్యాడ సీడబ్ల్యూసీలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 30 ఏళ్ల పని చేసినా వచ్చే పెన్షన్ గరిష్ఠంగా రూ. 3 వేలు ఉందని, కనీస పెన్షన్ రూ.9వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు ఆదినారాయణ

ఉక్కుటౌన్‌షిప్,డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు డి. ఆదినారాయణ అన్నారు. యూనియన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాలని, తొలగించిన కాం ట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఉక్కు నిర్వాసితులకు ఉపాధి కల్పించాలన్నారు. ప్లాంటును ప్రైవేటీకరించమని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని కేంద్రం ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు జె. రామకృష్ణ, శ్రీనివాస్, మోహన్, శివ పాల్గొన్నారు.

పరకామణి దొంగలను వెనకేసుకురావటం సిగ్గుచేటు

» టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయంలోని పరకామణి దొంగలని వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి వెనకేసుకురావటం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరకామణి దొంగల్ని వెనకేసుకొస్తున్న జగన్మోహన్‌రెడ్డిని హిందువులు క్షమించరన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పని చేశారని, కానీ ఏ ముఖ్యమంత్రిపైనా లేని ఆరోపణలు జగన్మోహన్‌రెడ్డికి తిరుపతి విషయంలో వస్తున్నాయన్నారు. దీనికి ప్రజలకు సమాధానం చెపాల్పలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు మానాపురం గణపతి, శంకరరావు, దేముడు, శివప్రసాద్, సత్యారావు పాల్గొన్నారు.

ఘనంగా గంధం శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



గంధం శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

పెదగంట్యాడ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నడుపూరులోని వార్డు టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గంధం శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుట్టిన రోజు కేక్‌ను కట్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంధం శ్రీనివాసరావు ఏ వార్డుకు ప్రాతినిధ్యం వహించినా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తారన్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో అధిక నిధులు రాబట్టి, వార్డును అభివృద్ధి చేసిన ఘనత శ్రీనివాసరావుదే అన్నారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, బొండా జగన్నాథం, బొడ్డు నర సింహపాత్రుడు, పులి లక్ష్మీబాయి, రాజాన రామారావు, లేళ్ళ కోటేశ్వరరావు, రౌత్ శ్రీను, కొణతాల నీలిమభాస్కర్, జోనల్ కమిషనర్ బీఆర్‌ఎస్ శేషాద్రి, వార్డు కార్యదర్శి కూన వెంకటరావు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు, యువకులు కూడా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ట్రూత్ చారిబుల్ ట్రస్ట్‌లోని అనాథ పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.



శ్రీనివాసరావుతో కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే పల్లా

వంద మంది రక్తదానం

అగనంపూడి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 85వ వార్డు పరిధి మంత్రిపాలెంలో గల నిస్ట్ కళాశాల ప్రాంగణంలో లయన్స్‌క్లబ్, లయన్స్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 100 మంది రక్తదానం చేశారు.

సినిమా గైడ్

- **ఆంధ్రా కింగ్ తాలూకా** : శరత్, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం),
- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతా రామయ్య (పరవాడ),
- **కాంత** :
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిశు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **ది గర్ల్ ఫ్రెండ్** :శ్రీకన్య కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 38, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 46, గుత్తి/రవి వంకాయలు 46, బెండకాయలు 58, పచ్చిమిర్చి 40, బజ్జి పకోడి మిర్చి 58, కాకరకాయలు 48, బీరకాయలు 46, ఆనపకాయ 24,కాలీఫ్లవర్ 32, క్యాబేజి 20, క్యారెట్ 54, దొండకాయలు 32, బంగాళ దుంపలు 18, కాప్సికమ్ 64, అరటికాయ (పె) 7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 62, బరబాటి 42, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 50, బద్ద చిక్కుడు 40, దోసకాయలు 22, పోటల్స్ 54, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 35, బీట్‌రూట్ 44, బీన్స్ (పెన్సిల్) 56, కీరదోస 22, కాప్సికమ్ 66, పొట్లకాయ (పెద్దది) 26, చేమ దుంపలు 26, చిలగడదుంపలు 32, కంద దుంప 50, దేముడు చిక్కుడు 60, గ్రీన్‌పీస్ బటాని 90, గోరుచిక్కుడు 50, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 66, కొత్తిమీర (పెద్ద కట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 80, కర్రపెండలం 32, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	640
విజయనగరం	644
శ్రీకాకుళం	644

చికెన్ ధరలు	
బ్రాయిలర్	
రైతు ధర	118
లైవ్ ధర	138
విత్ స్కిన్	246
స్కిన్‌లెస్	256



కంచరపాలెంలోని ఆర్పీపేట ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



పెందుర్తిలోని పీఎంశ్రీ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, మేయరు పీలా శ్రీనివాసరావు

విద్యాభివృద్ధికి అన్ని విధాలా చర్యలు

» పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు
» పాఠశాలలు దేవాలయాలతో సమానం : పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు
» అట్టహాసంగా మెగా పేరెంట్ - టీచర్స్ మీట్

ఆర్పీపేట (కంచరపాలెం),డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తుందని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు అన్నారు. ఆర్‌పీపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్ - టీచర్ మీట్‌లో ఆయన మాట్లాడారు.విద్యార్థుల విద్యా పురోగతి తెలుసుకోవడానికి ప్రభుత్వం ఈ సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. పిల్లలు ఉన్నత స్థానాలకు చేరడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కీలక పాత్ర పోషించాల్సి ఉందని చెప్పారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి, వారి అభ్యసనా సామర్థ్యం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 56వ వార్డు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, ఎంఈఓ దివాకర్, హెచ్‌ఎం రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నాగేశ్వరరావు, నాయకులు రాజురెడ్డి, అప్పలరాజు, ధర్మారావు, లావణ్య, వెంకట్రావు పాల్గొన్నారు.

పీఎంశ్రీ పాఠశాలలో...

పెందుర్తి : పాఠశాలలు దేవాలయాలతో సమానమని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పెందుర్తిలోని పీఎంశ్రీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన, మేయరు పీలా శ్రీనివాసరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి భవితను తీర్చిదిద్దే పాఠశాలల ఉన్నతి అందరి సామాజిక బాధ్యత అన్నారు. పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని, విద్యా వ్యవస్థను అద్భుతంగా నడిపిస్తున్న మంత్రి లోకేశ్ అభినందనీయుడన్నారు. మేయరు పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ డీఎస్సీ నిర్వహించి, ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చామని, కొత్తగా విద్యా సంస్కరణలు చేపట్టామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే పంచకర్ల విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అయితి సింహాచలం, వేగి దివాకర్, కోరుపోలు రామునాయుడు, గొల్లవిల్లి రమణ, గొర్లె రామునాయుడు, హెచ్‌ఎం చిన్మయి పాల్గొన్నారు. 97వ వార్డు పాపయ్యరాజుపాలెం పాఠశాలలో కార్పొరేటర్ ముమ్మన దేవుడు, రాంపురం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రెడ్డి నారాయణరావు పాల్గొన్నారు.

గోపాలపట్నంలో...

గోపాలపట్నం : ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ వేడుకగా జరిగింది. గోపాలపట్నం, కొత్తపాలెం, ఎల్లపువానిపాలెం, నరవ, హెచ్‌సీ వెంకటాపురం ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో ఈ సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి, బోధనా విధానం, పాఠశాలల్లో వసతులు, అభివృద్ధి పనులు తదితర విషయాలను తల్లిదండ్రులకు తెలియజేశారు.

మల్కాపురంలో...

మల్కాపురం :పారిశ్రామిక ప్రాంతంలో మెగా పేరెంట్ - టీచర్స్ మీట్ పండగ వాతావరణంలో సాగింది. శ్రీహరిపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఒక వేదిక మీదకు తీసుకువచ్చి ఈకార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. మల్కాపురం జీవీఎంసీ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, దుర్గానగర్ ప్రాథమిక పాఠశాలలో కూడా కార్యక్రమం ఘనంగా జరిగింది. మల్కాపురంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జి సోమేశ్, తదితరులు పాల్గొన్నారు. దుర్గానగర్‌లో జరిగిన కార్యక్రమంలో 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, పాఠశాల హెచ్‌ఎం పెద్దాడ హరికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మల్కాపురం మహిళ సెయింట్ ఆన్స్ కళాశాలలోనూ కార్యక్రమం జరిగింది. సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ క్యాస్లిన్, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఐపీ ఎస్ భాగ్యలక్ష్మి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమకుమారి, సీనియర్ అధ్యాపకులు ఆదిలక్ష్మి, జూనియర్ కళాశాల ఎకడమిక్ కో-ఆర్డినేటర్ జగన్నాథం పాల్గొన్నారు. యారాడ జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమాన్ని టీడీపీ సీనియర్ నాయకుడు తొత్తరి శ్రీనివాసరావు (చిట్టి) ప్రారంభించారు.

వేపగుంటలో..

వేపగుంట/ఎన్ఏడీ జంక్షన్ : జీవీఎంసీ 94వ వార్డు వేపగుంట హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హెచ్‌ఎం కమలకుమారి మాట్లాడుతూ పాఠశాలలో సౌకర్యాలు, విద్యా ప్రగతి ఇతర అంశాల గురించి వివరించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు హాజరయ్యారు. వేపగుంట దరి సేనాతివానిపాలెం ప్రాథమిక పాఠశాలలోనూ సమావేశం జరిగింది. గ్రామ పెద్ద బొబ్బర నరసింహనాయుడు, విద్యా కమిటీ చైర్మన్ జి. నగేశ్ పాల్గొన్నారు. 93వ వార్డు ప్రహ్లాదపురం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ రాపర్తి శైలజ హాజరయ్యారు. 90వ వార్డు లక్ష్మీనగర్ ఎఫ్. బ్లాక్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను,విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కుమార్, విద్యా కమిటీ చైర్మన్ పి. ఆనంద్, టీడీపీ నాయకులు నరవ పైడిరాజు, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు వినూత్నంగా ఆలోచించాలి

పెదగంట్యాడ,డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల తల్లిదండ్రులు వినూత్నంగా ఆలోచించి, విద్యా ప్రగతికి సహకరించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని 70 పాఠశాలల ప్రగతికి ప్రణాళిక సిద్ధం చేశామని,దశల వారీగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లక్ష్మీబాయి, రమణారెడ్డి, ఎంఈవో కె.రమణాజీ, హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీవీఎంసీ టెండర్లలో అవినీతి

- జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్

సిరిపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీలో అవినీతికి అడ్డుకట్ట వేయాలని, మెకానికల్ విభాగంలో నిర్వహించే టెండర్ల వ్యవహారంపై విజిలెన్స్ విచారణ జరిపించాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల ముసుగులో కోట్లాది రూపాయల ప్రజాధనం కాజేసేందుకు స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో కొన్ని అంశాలను పొందుపరిచారని ఆరోపించారు. 2024, డిసెంబరులో నిర్వహించిన యోగాంధ్ర పనులకు ఏడాది తరువాత ఎటువంటి చర్చ లేకుండానే బిల్లులు చెల్లింపునకు ఆమోదం తెలిపేలా పెట్టిన అంశాలపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. బయో టాయ్‌లెట్లు ఏకంగా రూ.1.83 కోట్లు చెల్లిస్తున్నారని, దీనిలో కొంతమంది స్టాండింగ్ కమిటీ సభ్యుల కమిషన్ బాగోతం ఉందన్నారు. బీచ్ రోడ్డులో జీవీఎంసీ స్థలాన్ని ఆక్రమించిన సిల్వర్ స్పూన్ రెస్టారెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, టెండర్ పేరుతో ఆ స్థలాన్ని వారికే కట్టబెట్టడంలో ఎవరి ప్రయోజనం ఉందో బహిర్గతం చేయాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో బండరాయి పగులగొట్టేందుకు రూ.12 లక్షలు ఖర్చు అయిందని చెప్పడం నమ్మశక్యంగా లేదన్నారు. కొంతమంది స్టాండింగ్ కమిటీ సభ్యులు కమిషన్లకు కక్కుర్తిపడి, కాంట్రాక్టర్లతో మిలాఖత్ అవుతూ జీవీఎంసీ నిధులను కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. మెకానికల్ విభాగంలో అవినీతి పేరుకుపోయిందని, తమకు నచ్చిన సంస్థలకు పనులు కట్టబెడుతున్నారని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించాలన్నారు.

8 నుంచి గీతంలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

సాగర్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిలభారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) ఈనెల 8నుంచి 12 వరకు జాతీయస్థాయిలో స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ ఫైనల్ పోటీలు నిర్వహించనుంది. దీనికి రాష్ట్రంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిథ్యమివ్వనున్నది. దేశంలోని వివిధ రాష్ట్రాలలోని 50 విద్యాలయాలు, ఐఐటీల్లో జరగనున్న స్మార్ట్ ఇండియా హ్యకథాన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభిస్తారు. గీతంలో వివిధ రాష్ట్రాల నుంచి 25 విద్యార్థి బృందాలు, 171 మంది యువత ఫైనల్ పోటీలకు హాజరవుతున్నారని విశాఖ పర్యవేక్షకుడు, గీతం వీడీసీ కోచ్ బి.రాజ్ కుమార్ తెలిపారు. హ్యాకథాన్‌లో 271 అంశాలపై విద్యార్థుల నుంచి నూతన పరిష్కారాలను, ఆలోచనలను ఆహ్వానించగా పోటీలో పాల్గొనే గీతం జట్టు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్‌ఎఫ్), ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ)కి సంబంధించిన ఐదు అంశాలపై పరిష్కార మార్గాలు సూచించాల్సి ఉంటుందన్నారు.

'స్టీల్‌సిటీ డిపోను కొనసాగించాలి'

ద్వారకాబస్‌స్టేషన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్‌సిటీ డిపోను యథాతథంగా కొనసాగించాలని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయూఏ) రీజనల్ నాయకులు కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్మికులు డిపో ఆవరణలో వందరోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. లీజు గడువు పూర్తవడంతో ఖాళీ చేసి స్థలం అప్పగించాలని స్టీల్‌ప్లాంటు యాజమాన్యం కోరిందని, దీనివల్ల కార్మికుల్లో అభద్రతా భావం నెలకొందన్నారు.

అక్రమ నిర్మాణం తొలంగిపు

పెందుర్తి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పెందుర్తిలో చేపట్టిన అక్రమ భవన నిర్మాణంపై పట్టణ ప్రణాళిక అధికారులు ఎట్టకేలకు చర్యలు తీసుకున్నారు. గత నెల 28న 'పెందుర్తిలో అక్రమ నిర్మాణాల జోరు' అన్న శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి 8వ జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించారు. ఏసీపీ రామలింగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం టీపీవో గోపన్న పర్యవేక్షణలో పట్టణ ప్రణాళిక సిబ్బంది పెందుర్తి కళాశాల సమీపంలో ఉన్న అక్రమ నిర్మాణాన్ని తొలగించారు.

ఉక్కు శాఖ సహాయ మంత్రితో సీ ప్రతినిధుల భేటీ

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : స్టీల్‌ప్లాంటు ఉద్యోగులకు ఉత్పత్తి ఆధారిత వేతనాలపై ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని ఉక్కుశాఖ సహాయమంత్రి శ్రీనివాసవర్మను ఉక్కు అధికారుల సంఘం (సీ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాటం చంద్రరావు, కేవీడీ ప్రసాద్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి స్టీల్‌ప్లాంటును సెయిల్‌లో విలీనం చేయాలని కోరారు. ఆర్థిక ప్యాకేజీ ఇచ్చిన తరువాత ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడపడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. బకాయి వేతనాలు చెల్లించాలని, పదవీ విరమణ ఉద్యోగులకు పూర్తి చెల్లింపులు చేయాలని కోరారు.

ఆటగాళ్ల ముమ్మర సాధన


పిచ్ పరిశీలిస్తున్న కోచ్ గౌతమ్ గంభీర్


నితీశ్‌కుమార్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్ ప్రాక్టీస్


తిలక్‌వర్మ బౌలింగ్ సాధన

విశాఖపట్నం, స్పోర్ట్స్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో భారత్ ఆటగాళ్లు శుక్రవారం సాయంత్రం ముమ్మర సాధన చేశారు. కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో నితీష్‌కుమార్‌రెడ్డి, జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, తిలక్‌వర్మ నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, కెప్టెన్ కేఎల్.రాహుల్, రవీంద్ర జడేజా, కులదీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, రిషబ్ పంత్, హర్షిత్ రాణా హోటల్‌కే పరిమితమయ్యారు. దక్షిణాఫ్రికాలో కెప్టెన్ బవుమా నెట్ ప్రాక్టీస్ చేయగా మిగిలిన ఆటగాళ్లు ఫిట్‌నెస్ సాధన చేశారు.


ఆటగాళ్ల నెట్ ప్రాక్టీస్‌ను పరిశీలిస్తున్న ఆంధ్ర క్రికెట్ సంఘం ప్రతినిధులు


సౌత్ ఆఫ్రికా కెప్టెన్ బవుమా

నేడు ట్రాఫిక్ మళ్లింపు

» క్రికెట్ మ్యాచ్ సందర్భంగా పోలీసుల ఆంక్షలు » ప్రేక్షకులకు 11 చోట్ల పార్కింగ్ స్థలాలు

మధురవాడ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): భారత్- దక్షిణాఫ్రికా జట్ల మధ్య పీఎం పాలెంఏసీఏ వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో శనివారం జరగనున్న డే అండ్‌నైట్ వన్డే మ్యాచ్ సందర్భంగా ట్రాఫిక్ మళ్లించినట్టు పోలీసు అధికారులు తెలిపారు. ప్రేక్షకుల వాహనాల పార్కింగ్‌కు 11 చోట్ల స్థలాలు ఏర్పాటు చేశామన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం నుంచి నగరానికి వచ్చే వాహనాలు శొంఠ్యాం, పెందుర్తి, ఎన్ఏడీ, టీసీపాలెం మీదుగా వెళ్లాలి. నగరం నుంచి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్లే బస్సులు టీసీపాలెం, ఎన్ఏడీ, పెందుర్తి, శొంఠ్యాం మీదుగా ప్రయాణించాలి. విజయనగరం, శ్రీకాకుళం నుంచి నగరానికి వచ్చే చిన్న వాహనాలు మారికివలస వద్ద ఎడమవైపు తిరిగి జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం వద్ద కుడివైపు తిరిగి బీచ్‌రోడ్డుపై రుషికొండ, సాగర్‌నగర్, జోడుగుళ్ళపాలెం మీదుగా ఆర్టీసీ కాంప్లెక్సుకు చేరుకోవాలి. కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు కారుషెడ్ వద్ద మలుపు తిరిగి మిథిలాపురి వుడాకాలనీ, ఎంవీవీ సిటీ, లాకాలేజీ మీదుగా పనోరమహిల్స్ చేరుకుని, రుషికొండ మీదుగా నగరంలోకి వెళ్లాలి. నగరం నుంచి వచ్చే బస్సులు, కమర్షియల్ వాహనాలు హనుమంతవాక వద్ద బీఆర్‌టీఎస్ రోడ్డులో అడవివరం, నీలకుండీలు జంక్షన్ మీదుగా ఆనందపురం చేరుకోవాలి. నగరం నుంచి శ్రీకాకుళం, విజయనగరం వెళ్లే చిన్న వాహనాలు హనమంతవాక జంక్షన్ లేదా విశాఖ వేలీ జంక్షన్ మీదుగా మారికివలస వద్ద ఎన్‌హెచ్-16 చేరుకోవాలి.

పార్కింగ్ స్థలాలకు...

వీవీఐపీ పాస్‌లున్న వాహనాలు గ్రౌండ్ పి-1, వీఐ పీ వాహనాలు బి గ్రౌండ్‌లో పి-2 వద్ద నిలిపివేయాలి. వి కన్వెన్షన్ పి-3 వద్ద వాహనాలు నిలుపుకోవచ్చు. నగరం నుంచి మ్యాచ్ వీక్షించడానికి వచ్చిన వాహన చోదకులు హోల్డ్‌ఏజ్ హోం జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్ పి-4లో పార్కింగ్ చేయాలి. శ్రీకాకుళం, విజయనగరం నుంచి వచ్చిన వాహనాలు కారుషెడ్ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాల పి-4 లో పార్క్‌చేయాలి. మీడియా వాహనాలను గేట్ నంబరు 10, 11 సమీపంలోని వెంకటేశ్వరస్వామి గుడి వద్ద పి-5లో పార్కింగ్ చేయాలి. శ్రీకాకుళం, విజయనగరం నుంచి వచ్చే ఇతర వాహనాలు పెప్సీ వద్ద తిరిగి పోలిశెట్టి వేణుగోపాలరావు గ్రౌండ్ పి-6, ఎంవీవీ సిటీ డబుల్ రోడ్డు పి-7, ద్విచక్రవాహనాలు జీవీఎంసీ పార్క్ పి-8, కళ్యాణ్‌కు మార్ సైట్ పి-9 వద్ద నిలిపివేయాలి. పోలీస్, రెవెన్యూ, ఇతర అధికారుల వాహనాలు ఎంవీవీ బిల్డర్స్ అపార్ట్‌మెంట్ ముందున్న పి-10లో పార్క్ చేయాలి. ఆర్టీసీ స్పెషల్ బస్సులు మారికివలస వద్ద ఎడమవైపు తిరిగి తిమ్మాపురం రోడ్డుమీదుగా లా కాలేజి చేరుకొని పి-11లో నిలపావాలి. మ్యాచ్ అనంతరం సాంకేతిక కళాశాలలో పార్క్‌చేసిన వాహనాలు విజేత సూపర్ మార్కెట్ మీదుగా కారుషెడ్ నుంచి ఎన్‌హెచ్-16 చేరుకోవాలి. నగరంలోకి వెళ్లేవారు హోల్డేజ్ హోం జంక్షన్ నుంచి కుడివైపు తిరిగి ఎండాడ మీదుగా వెళ్లాలి.


క్రికెట్ స్టేడియం వద్ద బందోబస్తుకు వచ్చిన పోలీసులు

స్టేడియంలోకి ఇవి నిషేధం..

ప్రేక్షకులు కెమెరాలు, మ్యాచ్‌బాక్సులు, లైటర్లు, సిగరెట్లు, వాటర్ బాటిళ్లు, మండే స్వభావం గల వస్తువులు, కుర్చీలు, స్టూలు, పొగాకు ఉత్పత్తులు, టిఫిన్లు, పదును వస్తువులు, తినుబండారాలు, గొడుగులు, క్రేకర్స్, బ్యాక్‌ప్యాక్స్, జంతువులు, రేడియో, ఆల్కహాల్, కర్రలు, మ్యూజికల్స్, లేజర్‌లైట్లు, బెలూన్లు, గ్లాస్‌బాటిళ్లు, పెర్‌ఫ్యూమ్స్, స్ప్రే బాటిళ్లు, సిరంజిలు, విజిల్స్, హారన్స్ స్పోర్టింగ్ బాల్స్, రోలర్ స్కేటర్లు, ప్రమోషనల్ ప్రొడక్ట్స్, ల్యాప్‌ట్యాప్‌లు, పెన్నులు, పెన్సిళ్లు తీసుకు వెళ్లకూడదు.

మ్యాచ్‌కు భారీ భద్రత

భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య శనివారం జరగనున్న వన్డే క్రికెట్ మ్యాచ్‌కు సుమారు రెండు వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్టేడియం చుట్టూ గేట్ల వద్ద మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేశారు. డాగ్‌స్క్వాడ్‌తో పిచ్, ఔట్‌ఫీల్డుతో పాటు గ్యాలరీలు, పరిసరాలు శుక్రవారం తనిఖీ చేశారు. అన్ని గేట్ల వద్ద క్యూలో ప్రేక్షకులను లోపలికి పంపించేలా బారికేడ్లు సిద్ధం చేశారు. మ్యాచ్ సుమారు రాత్రి 11 గంటల సమయంలో ముగుస్తుందని వేల సంఖ్య లో వాహనాలు జాతీయరహదారిపైకి రాకుండా చోదకు లు సంయమనం పాటించి కొద్ది నిమిషాల వ్యవధిలో వెళ్లాలని అధికారులు కోరుతున్నారు. దీనివల్ల ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తవన్నారు.

ఉత్తమ పారిశ్రామికవేత్తలకు అవార్డులు


పారిశ్రామికవేత్తకు అవార్డు అందిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, చిత్రంలో పరిశ్రమలశాఖ కార్యదర్శి యువరాజ్, కలెక్టర్, ఇతర అధికారులు

విశాఖపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడి కార్పొరేషన్ మండలి (సీవోఎస్ఐడీఐసీఐ) ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన దేశంలోని 55 పారిశ్రామికవేత్తలకు అవార్డులు ప్రదానం చేశారు. శుక్రవారం సాయంత్రం వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అవార్డులు అందజేశారు. రాష్ట్ర ఆర్థిక సంస్థ ద్వారా రుణాలు పొందిన 16 మంది పారిశ్రామికవేత్తలకు జాతీయ గౌరవాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్.యువరాజ్, కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

» నిబంధనలకు విరుద్ధంగా ఎంవీవీ బిల్డర్స్ వ్యవహారాలు
» నోటీసులు జారీ చేయాలని అధికారులకు ఆదేశం
» కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్


ఎంవీవీ బిల్డర్స్ నిర్మాణాల వద్ద మాట్లాడుతున్న మంత్రి సుభాష్

విశాఖపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణాలు చేపట్టే ప్రాంగణాల్లో కార్మికులకు వసతితో పాటు భద్రతా ప్రమాణాలు పాటించాలని కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచించారు. నగరంలోని పలు భవన నిర్మాణాలను ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ వలవాల మల్లికార్జునరావు (బాబ్జీ), కార్మిక శాఖ అదనపు కార్యదర్శి గంధం చంద్రుడుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. రుషికొండలో ఐటీ పార్కు సమీపాన 15 ఎకరాల విస్తీర్ణంలో 125 విల్లాల నిర్మాణం చూశారు. అక్కడ 300 మంది కార్మికులు ఉండగా సరిపడా టాయిలెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు లేకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. సాయిప్రియా ఎస్టేట్ పరిధిలోని ఎంవీవీ - జీవీ ది గ్రాండ్ సంస్థ నిర్మిస్తున్న పనులు పరిశీలించారు. తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో ఐదు బ్లాకుల్లో 1,900 ఇళ్ల నిర్మాణం జరుగుతున్నదని తెలుసుకుని వసతులపై ఆరా తీశారు. నిబంధనల ప్రకారం సెస్ట్ చార్జీలు కట్టలేదని, రూ.11 కోట్లు బకాయి ఉందని, తక్షణమే నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంవీవీ సత్యనారాయణ ప్రజాప్రతినిధి అయి ఉండి, నిబంధనలు పాటించకపోవడం విచారకరమన్నారు. ఈ పర్యటనలో కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ రామారావు, డిప్యూటీ కమిషనర్ సునీత, పలువురు అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న భారత క్రికెట్ జట్టు సభ్యులు

సింహాచలం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీ నృసింహస్వామిని భారత క్రికెట్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌య బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ తదితరులు శుక్రవారం దర్శించుకున్నారు. వారిని ఏఈఓ తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి సత్యశ్రీనివాస్ ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న సభ్యుల గోత్రనామాలతో అంతరాలయంలో అష్టోత్తర శతనామార్చన చేశారు. గోదాదేవి సన్నిధిలో కుంకుమ పూజల తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, అధికారులు శాలువతో సత్కరించి స్వామివారి ఫొటో, ప్రసాదాలను అందజేశారు. టీమ్ పూర్వ మేనేజర్ పి.వెంకట రామప్రశాంత్ స్వామిని దర్శించుకున్నారు.


అప్పన్న దర్శనం అనంతరం ఆలయంలో భారత క్రికెట్ జట్టు సభ్యులు

సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల ధర్నా


జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న వీఆర్ఏలు

సిరిపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పి.వెంకటరావు మాట్లాడుతూ వీఆర్ఏలకు తక్షణమే పేస్కేల్ వర్తింప జేయాలన్నారు. అర్హత కలిగిన వారికి వీఆర్వో, రికార్డు అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని డిమాండ్ చేశారు. అటెండర్, నైట్ వాచ్‌మన్ ప్రమోషన్ల కోటాను 20 నుంచి 70 శాతానికి పెంచాలన్నారు. రీ సర్వేల పేరుతో డిప్యూటేషన్లు వేస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వెళ్లి అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.సత్యం, సాధూరావు, వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

సింహాచలంలో ఇద్దరి ఆత్మహత్య


లాడ్జిలో మృతదేహాలు

సింహాచలం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు లాడ్జిలో గది అద్దెకు తీసుకున్న తల్లీ కుమారులు రెండు ఫ్యాన్‌లకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన జీవీఎంసీ 98వ వార్డు పరిధి పోస్టాఫీస్ వీధిలోని ప్రైవేటు లాడ్జిలో శుక్రవారం వెలుగుచూసింది. గోపాలపట్నం సీఐ ఎల్ఎస్ నాయుడు, లాడ్జి యజమాని తెలిపిన వివరాల మేరకు..గాజువాక ప్రాంతానికి చెందిన కుడిపూడి శివానందస్వామి భార్య నీలావతి (59), కుమారుడు గయప్రాంజన్(39) గురువారం సాయంత్రం ఆరు గంటల సమయంలో పాత పోస్టాఫీసు వీధిలోని ఓ లాడ్జిలో గదిని అద్దెకు తీసుకున్నారు. దాని గడువు శుక్రవారం సాయంత్రంతో ముగియడంతో లాడ్జి సిబ్బంది వారితో మాట్లాడేందుకు ఫోన్ చేయగా స్పందించలేదు. దాంతో గది వద్దకు వెళ్లి చూడగా తలుపులు వేసి ఉండడం, లోపలి నుంచి సమాధానం రాకపోవడంతో అనుమానం వచ్చి స్థానిక బ్లూకోట్ కానిస్టేబుల్‌కు సమాచారం ఇచ్చారు. అతను వచ్చి గది కిటికీ అద్దాలు పగులగొట్టి చూడగా తల్లి, కుమారులు చెరో ఫ్యాన్‌కు చీరలతో ఉరివేసుకుని ఉన్నారు. దీంతో వెంటనే సీఐ ఎల్.ఎస్.నాయుడుకు విషయాన్ని తెలియపరిచారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ తలుపులు తెరిచి పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేశారు. ఎస్ఐ రామారావు దర్యాప్తు చేస్తున్నారు. కాగా తల్లీ కుమారుల మృతికి కారణాలు తెలియాల్సి ఉందని సీఐ చెప్పారు.

క్రైం... crime news

బోర్డు తిప్పేసిన స్నేహామాక్స్ సంస్థ

» రూ.55.1 కోట్లు వసూలు
» ప్రధాన నిందితుడితో సహా పలువురి అరెస్టు
» పరారీలో మరికొందరు
» డీసీపీ మణికంఠ వెల్లడి


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ మణికంఠ

మహారాణిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్నేహా మాక్స్ సంస్థ పేరుతో డిపాజిటర్ల నుంచి సుమారు రూ.55 కోట్లు వసూలు చేసి మోసగించిన ఘటనలో ప్రధాన నిందితుడైన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఐఆర్ఎస్ అధికారి కటికల శివభాగ్యారావు, అతని భార్య, సంస్థ అధ్యక్షురాలు కె.స్వర్ణలత, వారి కుమారులు శ్రీకాంత్, క్రాంతికుమార్, డైరెక్టర్ ఎ.పున్నారావు సహా మరికొందరిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు డీసీపీ మణికంఠ చందోలా తెలిపారు. శుక్రవారం పోలీసు కమిషనరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శివభాగ్యారావు 2008లో స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ (స్నేహ మాక్స్) ప్రారంభించారు.'పే బ్యాక్ టు సొసైటీ' నినాదంతో మధ్య తరగతి ప్రజలకు అధిక వడ్డీల ఆశచూపి డిపాజిట్ చేయించారు. సుమారు 2,504 మంది నుంచి సుమారు రూ.55.1 కోట్లు వసూలుచేశారు. ఆ డబ్బును వ్యక్తిగత లాభం కోసం బినామీ పెట్టుబడులు, అక్రమ ఆస్తుల కొనుగోలుకు మళ్లించారు.విశాఖపట్నం సహా పలు ప్రాంతాల్లో స్థిరాస్తులు కొనుగోలు చేశారు. 2024మేనుంచి డిపాజిటర్లకు వడ్డీ డబ్బులు, మెచ్యూరిటీ డిపాజిట్లు చెల్లించలేదు. మోసపోయినట్లు గ్రహించిన డిపాజిటర్లు దువ్వాడ, గోపాలపట్నం, ద్వారకా, టూటౌన్ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరిపారు. సభ్యులకు తెలియకుండా సంస్థ పేరు మార్చేసి వ్యక్తిగత ప్రయోజనాల కోసం డిపాజిటర్ల డబ్బును మళ్లించినట్లు గుర్తించి నిందితులను అరెస్టు చేశారు కేసుతో సంబంధం ఉన్న సుమారు 22 మంది నిందితుల్లో కొందరిని అరెస్టు చేశామన్నారు. పరారీలో ఉన్నవారి కోసం లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు డీసీపీ మణికంఠ వివరించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


వేలాడుతున్న మృతదేహం

మల్కాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి అపార్టుమెంట్ వెనుక కేబుల్‌వైర్లకు వేలాడుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఒడిశాకు చెందిన కమల్ సింగ్ (39) అచ్యుతాపురంలో కాంట్రాక్టర్ వద్ద పనికి కుదిరాడు. మతిస్థిమితం సక్రమంగా లేకపోవడంతో కాంట్రాక్టర్ పనిలోనుంచి తొలగించాడు. ఈ తరుణంలో అతడి స్నేహితుడు ఒడిశా తీసుకువెళ్లేందుకు బయలుదేరాడు. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా, కోరమాండల్ గేటు వద్దకు బస్సు చేరుకొనే సరికి అతడు బస్సునుంచి దూకేశాడు. ఇదిలా ఉండగా శ్రీహరిపురంలో అపార్టుమెంట్ వెనుక గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందినట్టు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ లోగా కమల్‌సింగ్ కోసం కోసం వెతుకున్న మిత్రుడు పోలీసులకు వివరాలు చెప్పాడు. వారు చనిపోయిన వ్యక్తి చూపించడంతో గుర్తుపట్టాడు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుడి జేబులో మద్యం సీసా ఉంది. అతడి మిత్రుడ్ని విచారిస్తున్నామని, కేసు నమోదు చేశామని ఎస్ఐతెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య


రామునాయుడు మృతదేహం

ఆనందపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తి చెందిన ఓ వృద్ధుడు గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని వేములవలసలో జరిగింది. ఎస్ఐ సంతోష్ తెలిపిన వివరాల మేరకు.. వేములవలసకు చెందిన పతివాడ రామునాయుడు (69)కు కొంత కాలంగా అనారోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. దీంతో చికిత్స అందిస్తున్నారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో జీవితపై విరక్తి కలిగి గురువారం తన ఇంట్లోని పై అంతస్తులో గడ్డిమందు తాగాడు. అపస్మారక స్థితికి చేరుకున్న అతడిని కుమారుడు అప్పలరాజు కేజీహెచ్‌కు తరిలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

కేజీహెచ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

» రోగి కడుపులో నుంచి 12 కేజీల క్యాన్సర్ కణితి తొలగింపు


శస్త్రచికిత్స చేసిన వైద్య బృందం

మహారాణిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేజీహెచ్‌లో అరుదైన శస్త్ర చికిత్స చేసి ఓ వ్యక్తి కడుపులో నుంచి 12 కేజీల కణితిని తొలగించారు. సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మన్మథరావు తెలిపిన వివరాల ప్రకారం.. భీమిలి మండలం పెదనాయుడుపాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి (54) తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ కేజీహెచ్‌కు వచ్చాడు. స్కానింగ్ తీసిన వైద్యులు కడుపులో క్యాన్సర్ కణితి గుర్తించారు. జనరల్ సర్జరీ విభాగం మొదటి యూ నిట్‌తో పాటు అంకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాఘవేంద్ర నాయక్ సహకారంతో పదిరోజుల కిందట కేజీహెచ్‌లో సుమారు 5 గంటలు శస్త్రచికిత్స చేసి విజయవంతంగా కణితిని తొలగించారు. అనంతరం మెరుగైన వైద్యసేవలు అందించడంతో రోగి కోలుకున్నాడు. క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, వైద్య సహచరులు అభినందించారు.

పీసీబీ జాయింట్ చీఫ్ ఇంజనీర్‌గా శంకరనాయక్

విశాఖపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాలుష్య నియంత్రణ మండలి జాయింట్ చీఫ్ ఇంజనీర్‌గా ఎస్.శంకరనాయక్‌ను ప్రభుత్వం నియమించింది. కర్నూలులో సీనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై విశాఖ రానున్నారు. గత కొద్దికాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. సీనియర్ ఇంజనీర్ రామారావునాయుడుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉత్తరకోస్తాలోని శ్రీకాకుళం నుంచి ఏలూరు వరకు 11 జిల్లాలు జాయింట్ చీఫ్ ఇంజనీర్ పరిధిలోకి వస్తాయి. ఈ పరిధిలో వందల సంఖ్యలో పరిశ్రమలు ఉండడంతో నిరంతర పర్యవేక్షణ, తనిఖీలు, కొత్త పరిశ్రమలకు అనుమతులు జాయింట్ చీఫ్ ఇంజనీర్ పర్యవేక్షణలోనే సాగుతాయి.

ఆయుష్మాన్ భారత్‌లో టైప్-1 డయాబెటిస్‌ను చేర్చాలి

» లోక్‌సభ జీరో అవర్‌లో ఎంపీ శ్రీభరత్


లోక్‌సభలో మాట్లాడుతున్న విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్

పెదవాల్తేరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా లక్షలాది మంది పిల్లలకు టైప్-1 డయాబెటిస్ (టి1డి) ముప్పుగా మారిందని, దీనిని ఆయుష్మాన్ భారత్‌లో చేర్చాలని ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు. లోక్‌సభ జీరో అవర్‌లో మాట్లాడుతూ టైప్-1 డయాబెటిస్ జీవనశైలికి సం బంధించిన మధుమేహం కాదని, స్వయం ప్రతిరక్షక వ్యాధిగా గుర్తించి అప్ర మత్తం కావాలన్నారు బాల్యంలోనే ప్రారంభమవుతుందని పిల్లలు జీవితాంత ఇన్సులిన్, నిరంతర గ్లూకోజ్ పర్యవేక్షణ లేకుండా జీవించలేరన్నారు. ఆయు ష్మాన్ భారత్ కింద అవుట్ పేషెంట్ సేవల్లో టి1డి సంరక్షణను చేర్చాలన్నారు. ప్రస్తుతం ఈ పథకం ఇన్‌పేషెంట్ కేర్‌ను మాత్రమే కవర్ చేస్తుందని, రోజువారీ ఓపీ కేర్ ఇవ్వడమలేదన్నారు. విశాఖలో డయాబెటిక్ చైల్డ్ సొసైటీ వంటి స్వచ్ఛంద సంస్థలు సేవలు అందిస్తున్నాయని గుర్తుచేశారు. సంరక్షణ, చికిత్స అందక మూత్రపిండాలు దెబ్బతినడం, దృష్టి లోపం, వైక ల్యం, కొన్నిసార్లు మరణం సంభవించే ప్రమాదాలున్నాయన్నారు. రాజస్థాన్ రాష్ట్రం ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో టైప్-1 డయాబెటిస్ క్లినిక్‌లను స్థాపించడానికి నిధుల కేటాయింపులో ముందంజలో ఉందన్నారు.